ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ** Telephone : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/428

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 10 :: సంచిక 239 | విజయవాడ, మార్చి 4, 1970 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

గోదావరి బరాజ్‌కు ఏప్రిల్ 11వ తేదీన శంకుస్థాపన

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటన

మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి పరిశీలనకు కమిటీ : శ్రీ విజయభాస్కరరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 3—

గోదావరి బరాజ్‌కు వచ్చే ఏప్రిల్ నెల 11 వ తేదీన శంకుస్థాపన జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

బడ్జెట్‌పై జరుగుతున్న సాధారణ చర్చ సందర్భంగా జోక్యం కలిగించుకొని, గోదావరిపై బరాజ్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం ఆసక్తితో ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆయకట్టు దారుల నుంచి వసూలుచేసిన అభివృద్ధి ఎన్నుతో బరాజ్ నిర్మాణం పని ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

బంజరు భూముల పంపకం

బంజరు భూముల పంపకం విషయం గురించి చెబుతూ, స్థానిక కమిటీలను గుర్తిస్తూ ఉత్తరువులు జారీచేయడం జరిగిందని, బంజరు భూముల కేటాయింపు విషయంలోను, అందుకు సంబంధించిన యితర విషయాలను ఆ కమిటీలతో సంప్రతించమని, అధికారులను ఆదేశించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఇందువల్ల, బంజర్ల విషయంలో వాస్తవ పరిస్థితి తెలుసుకోవడానికి ప్రభుత్వానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

కృష్ణాజిల్లా తుపాను బాధితులకు పూర్తి రెమిషన్

కృష్ణాజిల్లాలోని మూడు మండలాలలోను తుపాను బాధితులకు పూర్తి రెమిషన్ ఇవ్వడం జరుగుతుందని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఆర్థిక మంత్రి సమాధానం

చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి సమాధానం చెబుతూ, రాష్ట్ర బడ్జెట్ సోషలిస్టు స్వభావం కలిగిఉందని, సామాన్య మానవుని దృష్టిలో పెట్టుకొని రూపొందించడం జరిగిందని, బొంబాయి కాంగ్రెస్ మహాసభ నిర్ణయాలను ప్రతిబింబిస్తున్నదని ఆయన చెప్పారు. బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలను ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

ప్రయివేట్ ఉపాధ్యాయులకు పెన్షన్ పథకం

ప్రయివేటు పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు పెన్షన్ పథకం అమలు జరిపే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ భాస్కరరెడ్డి చెప్పారు. మునిసిపాలిటీల ఆర్థికపరిస్థితిని పరిశీలించడానికి వాటిని మెరుగుపరచే విషయం గురించి సిఫారసులు చేయడానికి ఒక కమిటీని నియమించనున్నట్టు కూడా మంత్రి చెప్పారు.

అమ్మకం పన్ను వ్యవస్థలో మార్పులకు ప్రయత్నం

అమ్మకం పన్ను వ్యవస్థలో అవసరమైన మార్పులు చేయడానికి, మెరుగుపరచడానికి నిపుణుల సలహాలు తీసుకొనే ప్రతిపాదన ఉన్నదని కూడా మంత్రి ప్రకటించారు. ప్రభుత్వానికి. పన్ను చెల్లించే వారికి ఉపయోగకరంగా వుండేటట్టు ఈ మార్పులు వుంటాయని ఆయన చెప్పారు.

వంశధార ప్రాజెక్టు

వచ్చే ఆర్థిక సంవత్సరంలో వంశధార ప్రాజెక్టు ప్రారంభించడం జరుగుతుందని మంత్రి హామీయిచ్చారు. అప్పటికి కేంద్రం అనుమతి లభిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు.

కేంద్రం సహాయంపై ఆధారపడి పోవడం పాడుకు కేటాయించిన నిధులు చెంచడం జరుగుతుందని మంత్రి చెప్పారు. నాగార్జున సంవర్ధన ప్రణాళికాంతానికి. తుంగభద్ర ఎగువ కాలవ నిర్మాణం పూర్తి అవుతుందని కూడా శ్రీ విజయభాస్కరరెడ్డి చెప్పారు.

తుపాను దాధిత సహాయం విషయంలో గాని, ఋణ నివారణ సహాయంలోగాని. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రం అలక్ష్యం చేయలేదని. ఈ సంవత్సరం ఈ సహాయ కార్యక్రమాలకు గాను రాష్ట్రానికి 38 కోట్ల రూపాయలు యిచ్చినట్టు మంత్రి చెప్పారు.

వెనుకబడిన తరగతుల జాబితా విషయం గురించి చెబుతూ, నివేదిక ఇంకా పూర్తి కానందున. జూన్ నెల నుంచి ఆ జాబితా అమలులోకి రాకపోవచ్చునని మంత్రి చెప్పారు. అయినప్పటికీ, వచ్చే ఆర్థిక సంవత్సర కాలంలో ఎన్నదైన దానిని అమలుజరుపుతామని మంత్రి హామీయిచ్చారు.

"మార్చి 10 నమ్మకు విరమించండి"

రాష్ట్ర ఎన్.జి.ఓ.లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 3— రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఈ నెల పదివ తేదీన తలపెట్టిన సమ్మె. నిర్ద్వంద్వంగా అవాంఛనీయమైన దృష్ట్యా ఎన్. జి. ఓల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పెక్కు పరిణామాలకు దారితీయగల దృష్ట్యా" సమ్మెను విరమించాలని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు అభ్యర్థించారు.

శాసన సభలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, ముఖ్యమంత్రి వార్షికంగా అయిదు వాట్ల రూపాయల వ్యయమయ్యే విధంగా వేతనాల సవరణ ఎనిమిది, తొమ్మిది వేలలో జరగ నుండగా ఎన్. జి. ఓలు, సమ్మె చేయడం సరికాదని వివరించారు.

నవరించే వేతనాల స్కేళ్ళు "మొత్తం దేశంలో అత్యున్నత స్థాయిలో వుండగలవని", ఇబ్బందులేమైనా వుంటే ప్రభుత్వానికి నివేదించాలని ప్రభుత్వం వాటిని పరిష్కరించగలదని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణాకు అదనంగా రు. 30 కోట్లు వ్యయం

తన పదవీ కాలంలో జరిగినట్టు అసెంబ్లీలో శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 3—

తాను ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించిన తరువాత తెలంగాణా ప్రాంతంలో మామూలుగా ఖర్చు పెట్టవలసిన దానికంటె 30 కోట్లు అదనంగా వెచ్చించినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

ముఖ్యమంత్రి పదవిని తనకు ముందు నిర్వహించినవారు తెలంగాణా ప్రాంతానికి ఖర్చుపెట్టడంలో జరిపిన లోపాలు ఏమిటన్న ప్రశ్నకు జవాబుచెప్పడానికి ఆయన నిరాకరించారు. "భార్గవ కమిటీయే ఈ అంశాలు ఇవ్వగలదు" అని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత వచ్చిన వివిధ ముఖ్యమంత్రుల పదవీ కాలాలలో తెలంగాణా ప్రాంతానికి జరిగిన వ్యయంలో లోపాలు గురించి తెలపాలని అధికార కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. అంజన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

భార్గవకమిటీని కేంద్రం నియమించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొనలేనని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టపరచారు. కమిటీని గురించి కేంద్రంతో ఎట్టి సంప్రతింపులు జరపలేదని కూడా ఆయన చెప్పారు.

ప్రధాని కమిటీని ఏర్పాటుచేస్తూ ప్రకటించిన తరువాతకూడా ఏ పక్షం వహించడానికి తమకు ఇష్టంలేనందున ప్రభుత్వం దానికి దూరంగావున్నదని ఆయన అన్నారు. కమిటీ కోరిన కొన్ని డాకుమెంట్స్‌ను, వివరాలను మాత్రం రాష్ట్ర ప్రభుత్వం అందచేసినందని ఆయన విశదపరచారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగాని, లేదా వ్యక్తిగతంగా ఏ ఒక్క మంత్రిగాని కమిటీ ముందు సాక్ష్యమివ్వడంగాని, రాయబారం నడపడంగాని జరగలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

కమిటీ నివేదిక నకలును ఇప్పటి కప్పుడే సభవారిముందు వుంచామని, దానిపై చర్చ జరుగుతుందని ఆయన అన్నారు.

సభలోని వివిధ పక్షాల నాయకులతో సంప్రతింపులు జరిపిన తరువాత ఆ చర్చకు తేదీని నిర్ణయించగలమని ఆయన పేర్కొన్నారు.

లోకసభకు బంగ్లా కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

ప్రోగ్రెసివ్ ముస్లింలీగ్ అభ్యర్థిపై 15 వేల ఓట్ల మెజారిటీలో

కలకత్తా, మార్చి 3—ఉపఎన్నికలో యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి సర్దార్ అంజాద్ అలీ (బంగ్లా కాంగ్రెసు) ఎన్నికైనట్టు ప్రకటించారు.

ఆయన తన సమీప ప్రత్యర్థి శ్రీ కె. అబూబాకర్ మిక్కర్ (ప్రొగ్రెసివ్ ముస్లిం లీగ్) ను 12 వేల ఓట్ల తేడాతో ఓడించారు.

అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. కె. ఎం. ఇషాక్ 50 వేల ఓట్లురాగా ప్రతిపక్షం కాంగ్రెసుఅభ్యర్థి జిపాజిట్ కోల్పోయాడు

ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ మృతి వల్ల ఈ ఉపఎన్నిక జరిగింది. 1967 జనవరి ఎన్నికలలో బంగ్లాకాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ హుమాయూన్ కబీర్ 140 వేల ఓట్లమెజారిటీతో ఎన్నికైనాడు.

బొంబాయిలో మామూలుపరిస్థితులు

బొంబాయి, మార్చి 3— బొంబాయిలో 20 గంటలపాటు శివసేన తలపెట్టిన బంద్ కార్యక్రమం గత రాత్రి ముగియడంతో నగరంలో తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడ్డాయి, దుకాణాలు తెరిచారు. బస్సులు, టాక్సీలు యథాతథంగా తిరుగుతున్నాయి.

నేపాల్ రాకుమారుని వివాహమహోత్సవంలో పాల్గొనే నిమిత్తం భుట్వాండూచేరిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి రాజు మహేంద్ర స్వాగత మిచ్చినప్పటి చిత్రం

"బ్రహ్మానందరెడ్డి జిల్లా బోర్డునాటి పద్ధతులు"

తిరిగి ఈనాడు ఉపయోగిస్తున్నారని శాసనసభలో శ్రీ వి.బి. రాజు ఆరోపణ

ప్రజల సమస్యల విచారణకు ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించాలని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 3—

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 1937 లో జిల్లా బోర్డులో తాను ప్రవేశించిన నాటి రాజకీయ ఆయుధాలనే ఈనాడు ప్రయోగిస్తున్నారని, పరిపాలనా యంత్రాంగంతో చెలగాటమాడితే, ప్రజాస్వామ్యాన్ని మంటకలపడం అవుతుందని మాజీ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

బడ్జెట్‌పైన ఏడు రోజులపాటు జరిపిన సాధారణ చర్చను తెలంగాణా ఐక్యసంఘటన అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు పూర్తి చేశారు. శ్రీ రాజు ఇంకా ఇలా అన్నారు.

"మనం ఈ రోజు వుంటాం. రేపు పోతాం. అటువైపు కూర్చున్న బ్రహ్మానందరెడ్డి ఇటువైపు రావచ్చు. ఇటువైపు కూర్చున్న మేము అటువైపుకు వెళ్ళవచ్చు.

అదికాదు సమస్య మన ఈనాటి స్థానాలే శాశ్వత మనుకుంటూ ప్రజలను పదలి, శాసన సభ్యులు తమవైపు ఎలా అంటిపెట్టికుని వుంటారా అని ఎప్పటికప్పుడు ఆలోచిస్తూ రాజకీయం నడిపించడం, అందుకు తగినట్లు పరిపాలనలో జోక్యంకలిగించుకోవడం ప్రజాస్వామ్యానికే ముప్పుతేవడమవుతుంది."

శ్రీ రాజు ఇంకా ఇలాచెప్పారు: "రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో రాష్ట్రమంత్రులు ఈనాడు అనుక్షణం జోక్యం కలుగజేసుకుని ఈ విధంగా ఎలా ప్రజా జీవితాన్ని ఇబ్బందిపాలు చేస్తున్నారో వివరించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించాలి."

ఇరవయ్యవ శతాబ్దం లేవనెత్తిన సమస్యలలో ఏ ఒక్కదానిని పరిష్కరించలేని విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉన్నదని, బొంబాయిలో పేర్కొన్న సోషలిస్టు విధానం మచ్చుకైనా రాష్ట్రబడ్జెట్‌లో కన్పించలేదని పేర్కొన్నారు శ్రీ రాజు.

శ్రీ రాజు ఇంకా ఇలా అన్నారు: ప్రభుత్వానికి ముందుగుచేసే శక్తి పోయింది.

రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వానికి దురవస్థ పట్టింది. ఆ రోజులు ఆ రోజులు ఎట్లా పిలవడాలా అన్నదే ఆలోచన. ప్రజలను కాదు, శాసన సభ్యులను ఎట్లా తమవైపు నిలబెట్టుకుని, అధికారంలో ఉండాలా అన్నదే ఆలోచన. ఇలాంటి ఈ ప్రభుత్వం ప్రజాభ్యుదయం సాధిస్తుందన్న నమ్మకం పోయింది.

మనదగ్గర్లో ఒక మంత్రి గారున్నారు. ఓహరంగంగా ఉద్యోగులను బూతులు తిడతారు. పాటుగా ప్రతిమీ లాడుతారు. లేనిపోని ఛేషాలుచేసినికి, ప్రభుత్వంలో చొరవ, సాహసం సన్నిందాయి.

(మిగతా 4 వ పేజీలో)

"కొత్త పాదరక్షలు ఇప్పించండి"

గుజరాత్ ప్రభుత్వంపై హరిజన శాసన సభ్యురాలి ఛలోక్తి

అహమ్మదాబాద్, మార్చి 3 — గుజరాత్ శాసనసభలోని ప్రతిపక్ష కాంగ్రెస్ హరిజనసభ్యురాలు శ్రీమతి గంగా చెన్‌పఘేలా, కొత్త పాదరక్షలు ఇప్పించవలసిందిని ప్రభుత్వాన్ని కోరింది.

తమ రుల్తాలపు జరిగిన అన్యాయాలను అధికారుల దృష్టికి తీసుకు రావడానికి ప్రయత్నాలికాదుచుట్టూ తిరగడంలో తన పాదరక్షలు అరిగిపోయాయని, అందువల్ల కొత్తవి యివ్వాలని ఆమె కోరింది.

శాసనసభలో బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో పాల్గొంటూ, శ్రీమతి ఛఘేలా, "నా పాదరక్షలు అరిగిపోయాయి, రాని, ప్రభుత్వ యంత్రాంగాన్ని కార్యాచరణకు దిగేటట్టు చేయలేక పోయాను. ప్రభుత్వం, కనీసం కొత్త పాదరక్షలు అయినా యివ్వగలదని ఆశిస్తాను. తిరిగి నా పనికొనసాగించగలుగుతాను" అని ఆమె చెప్పింది.

రాష్ట్రంలో పోలీసుదళాల పటిష్ఠతకు తగు చర్యలు

అదనంగా 50 లక్షలు ఖర్చు చేయనున్నట్టు అసెంబ్లీలో హోంమంత్రి వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి—

రాష్ట్రంలోని పోలీసు శక్తిని పరిపుష్టం చేయడానికి 1970-71 సంవత్సరంలో 50 లక్షల రూపాయలను అదనంగా ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం సంకల్పించింది.

ప్రాధాన్యత ప్రాతిపదికగా మరిన్ని పోలీసుస్టేషన్‌లను ప్రారంభించడానికి పోలీసు దళాలను కమ్యూనికేషన్ల, వాహనాల పరిస్థితి మెరుగుపరచడంవంటి ప్రతిపాదనలు అందులో వున్నాయి.

నేడు రాష్ట్ర శాసనసభలో 19,62,72,700 రూపాయల హోంశాఖ ఎస్టిమేటు ప్రవేశపెడుతూ హోం శాఖ మంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ విషయాన్ని ప్రకటించారు.

దర్యాప్తు విషయంలోను, కమ్యూనికేషన్ల విషయంలోను నూతన పద్ధతులను ప్రవేశపెట్టే ప్రతిపాదనను లయన వివరించారు. ఇందుకు, కేంద్ర నేరపరిశోధక శాఖ సహాయంతో ఒక ఏడాదికాన్ని రూపొందించడం జరుగుతుందని కూడా శ్రీ వెంగళరావు చెప్పారు.

నగరంలో అత్యవసర పరిస్థితిని, శాంతి, భద్రతలను ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి, నగరంలోని కంట్రోలు రూమును పునర్నిర్మాణం చేయడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చిందని, అనంతపురం, కడప, కర్నూలు నెల్లూరు, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాలవంటి కొట్లాటలు జరిగే జిల్లాలలో అదనపు దళాల ఏర్పాటును అనుమతించడం జరిగిందని, నక్సలైట్స్ ఉద్యమాన్ని అణచడానికి, శాంతి, భద్రతలను సమర్థవంతంగా కాపాడడానికి, కానిస్టేబుళ్ళ మార్పు సంవత్సరాలపాటు, అదు కంపెనీలో అయిదవ బెటాలియన్‌ను ఏర్పాటుచేయడానికి ఒక కంపెనీ కేంద్ర కార్యాలయాన్ని

(మిగతా 4 వ పేజీలో)

ప్రధానికి తెలంగాణా ఎం. పి. ల "అల్టిమేటమ్"

31 వ తేదీలోగా తగు నిర్ణయంగైకొనకపోతే ప్రతిపక్షంలో చేరగలమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 3—

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు అంగీకరిస్తేగాని లేదా ఆనమస్యపై జనవాక్యనేకరణ తీసుకొనాలని, ఎనిమిదవ తేదీలోపుగా నిర్ణయం గైకొనకపోతే తాము ప్రతిపక్షంలో చేరవలసి వస్తుందని అధికార కాంగ్రెసుకుచెందిన ఆరుగురు తెలంగాణా ఎం. పి.లు నేడు ప్రధానికి స్పష్టంచేశారు.

ఈ రెండు ప్రత్యామ్నాయ మార్గాలలో ఏదో ఒకదాన్ని ఆమోదిస్తూ నిర్ణయం తీసుకోకపోతే, తాము ప్రతిపక్షంలో కూర్చోవలసి వస్తుందని వారు ఆమెకు చెప్పారట.

విద్యార్థి కార్యాచరణ సంఘం తిరిగి మార్చి తొమ్మిదవ తేదీనుంచి ఆందోళనను ప్రారంభించనున్నదని, అందువల్ల లోకసభ సభ్యత్వాలకు తెలంగాణా పార్లమెంటు సభ్యులు రాజీనామా ఇవ్వడంగానీ లేదా మార్చి ఎనిమిది నాటికి ప్రతిపక్ష స్థానాల్లో కూర్చోవడం గాని జరగాలని తమను కోరారని వారు ఆమెకు చెప్పారట.

ప్రధానిని కలుసుకున్న పార్లమెంటు సభ్యులు : శ్రీయుతులు సురేంద్రరెడ్డి, జి. వెంకటస్వామి, శ్రీమతి సరగం లక్ష్మీబాయి, డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, ముత్యాలరావు, గంగారెడ్డి.

మొత్తం తెలంగాణా పార్లమెంటు సభ్యులు 14 మంది.

వారిలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ జి. ఎస్. రెడ్డి ముఖ్యమంత్రి పక్షంగా వున్నారు. శ్రీ రాజా రామేశ్వరరావు ప్రతిపక్ష కాంగ్రెస్‌గా వున్నారు. శ్రీ బకర్ అలీ మీర్జా, శ్రీ నారాయణరెడ్డి ఇండిపెండెంట్లుగా వున్నారు. ఇద్దరు—ఉప సంగ్రహంగా వున్నారు.

(శ్రీయుతులు ఎం.ఆర్. కృష్ణ, యూనస్ సలీం). పోతే యిక మిగిలిన ఏడుగురు సభ్యులలోను అరుగురు నేడు శ్రీమతిగాంధితో చర్చలు జరిపారు.

తొందరపడి, నిర్ణయం తీసుకోవద్దని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య వారికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో 17 మంది సత్యాగ్రహులు అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3— గన్‌పార్క్ సమీపంలో నేడు ఇద్దరు మునిసిపల్ కార్పొరేటర్స్ శ్రీ మోయి హనుమంతరావు, శ్రీ శివయ్యతోసహా 17 మంది సత్యాగ్రహులను పోలీసులు అరెస్టు చేశారు.

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి నినాదాలు చేస్తూ సత్యాగ్రహులు గన్‌పార్క్ దగ్గరకు వచ్చారు. 23 వ తేదీన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ వేసిన రిలే దీక్షలాన్ని తిరిగి తమకు అప్పగించాలని వారు కోరారు.

ఆర్. టి. సి. బస్సులపై రాళ్ళు

సమ్మె చేస్తున్న విద్యార్థులు నేడు రామకోటి, పత్తేపైదాన్, నాంపల్లిలవద్ద ఆర్. టి. సి. బస్సులపై రాళ్ళు రువ్వారు. ఈ సంఘర్షణలో ఒక ప్రయాణీకుడు, ఒక ఆర్. టి. సి. డ్రైవరు గాయపడినారు. మొత్తం మూడు బస్సులకు నష్టం వాటిల్లినది. గన్‌పార్క్, ఘోషామహల్ ప్రాంతాలలో కూడా బస్సులపై రాళ్ళు రువ్వడం జరిగింది.

మెడిసిన్ డాక్టర్ జూనియర్ కాలేజి పద్ధ విద్యార్థులు పర్నేచర్‌ను తగలబెట్టారు. ప్రదర్శనలను పోలీసులు తరిమివేశారు.

హైదరాబాద్‌లో జూనియర్ కాలేజీ

హైదరాబాద్, మార్చి 3— నాంపల్లిలో తెలుగు జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత కలదని నాంపల్లి పబ్లిక్ హైస్కూల్ అధ్యక్షుడు శ్రీ జరీల్ పాషా నేడు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శికి చెప్పారు.

"పంట ఇంకా కాలేదా? సప్పుకూడా పర్కుటు రూల్ ఉద్యమంలో చేరావా?"

అసెంబ్లీలో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3—

శ్రీ పోతులు గిస్సయ్య :

పంచాయతీ రాజ్యం పేరున పంచకాలరాజ్యంగా మారుస్తున్నారని అనుకుంటున్నారు. అదెప్పుడు జరగుతుంది?

శ్రీ వి. బి. రాజు : బడ్జెట్టు నివేదిక ఆర్థిక శాఖ కార్యదర్శి తయారుచేసిన పరిపాలనా యంత్రాంగపు నివేదికవలె వుంది.

ఆర్థిక మంత్రి అనుభవం గడించిన చీఫ్ ఆకౌంటెంట్‌వలె వున్నారు.

గాంధీ టోపీలాలం పోయింది. పైట్ ప్యాంట్ల కాలం వచ్చింది. ఈ ప్రభుత్వానికి హరివానివలె, ఆరోజారోజు ప్రజలకు తెరుపు అయిపోయింది.

ఇంట్లో అసంతృప్తి పెట్టుకొని సంసారం చేస్తున్నాం.

నంబియార్ సమస్యపై శాసన మండలిలో ప్రశ్నలు

సమాధానమివ్వడానికి ముఖ్యమంత్రి నిరాకరణ

హైదరాబాద్, మార్చి 3— ఆంధ్రప్రదేశ్ మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్‌కు సంబంధించి నేడు శాసనమండలిలో సభ్యులు వేసిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధాన మివ్వడానికి నిరాకరించారు.

శ్రీ నంబియార్‌పైన ఇతర ఆఫీసర్లపైన యింతవరకు ప్రభుత్వం కేసుపెట్టలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ప్రశ్నలకు సమాధానం చెప్ప నిరాకరించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తాను సమాధానం యివ్వనని అన్నారు.

శ్రీ నంబియార్‌పైన జరిగిన విచారణకు సంబంధించిన సభ వారికి సమాచారం అందించాలని అనేక మంది ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు.

దానిపై అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి రూలింగ్ యిస్తూ, తాను చెప్పే సమాధానం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇవ్వరానిదైనప్పుడు మంత్రి సమాధానం యివ్వనక్కర లేదని చెప్పారు.

1970 మార్చి 4 బుధవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ బ॥ ఏకాదశి
ఏకాదశి: మ॥ 12-24 ఉత్తరాషాఢ: రా॥ 1-39
వర్జ్యం: ఉ॥ 11-10 నుంచి 12-37 వరకు
" తె॥ 4-14 " 5-40 "

* * *

1970 మార్చి 5 గురువారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ బ॥ ద్వాదశి
ద్వాదశి: ఉ॥ 9-16 త్రయోదశి: తె॥ 5-56
శ్రవణం: రా॥ 11-08
వర్జ్యం: రా॥ 2-41 నుంచి 4-06 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రధాని వైఖరి

నిరుటికి, ఈ యేటికి ప్రధాని వైఖరిలో మార్పు ఆమె ఇటీవలి ప్రసంగాలలో స్పష్టమౌతున్నది. 1969 లో వున్న తీవ్రత 1970 లో లేదు. ఆనాటి వేడిమి ఈనాడు లేదు. ఇందుకు రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చను సమానంగా రాజ్యసభలో ఆమె చేసిన ప్రసంగం ఒక ఉదాహరణ.

"జాతీయకరణ ఒక ఆయుధం. దాన్ని ఎచక్షణతో, జాగ్రత్తగా ఉపయోగించాలి. దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు అది ఒక్కటే పరిష్కారమార్గం కాదు.

"ఏ ప్రయివేట్ పరిశ్రమ అయినా జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నడుస్తుంటే, లేదా, దేశ ప్రగతికి అవరోధంగా వుంటే, దాన్ని జాతీయం చేయడానికి వెనుదీయరాదు. అయితే విపరీత తీవ్రవాద ధోరణులను విసర్జించాలి."

ఇవి ప్రధాని నిన్న చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు. ఇంతేకాదు; ఆమె ప్రజాస్వామ్య బద్ధమైన సోషలిజంలో తన విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు. ఎట్టి మినహాయింపులు లేకుండా, ఏ షరతులు లేకుండా తాను ప్రజాస్వామ్యాన్ని కోరుతున్నానని అన్నారు.

ఈ వైఖరి పూర్తిగా హర్షించదగింది; సమర్థించదగింది. ప్రజాస్వామ్యవాదు లెవరైనా ఈ ప్రకటనకు సంతోషిస్తారు.

అయితే, ఒక్కమాట: ఇందులో ప్రధాని ఇందిరా గాంధి ఈనాడు కొత్తగా ప్రవచిస్తున్న సూత్ర విధానమేదైనా వుందా? ఇది చీలికకు పూర్వం కాంగ్రెసు సంస్థ పదే పదే పెక్కుసార్లు నిర్వచించిన విధానమే కాదా?

కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రజాస్వామ్యంతో కూడిన సోషలిజం తన లక్ష్యమని చెబుతూ వచ్చింది. ఇటు మితవాదానికి, అటు అతివాదానికి మధ్యమ మార్గాన్ని తాను అనుసరించదలచినట్టు, విపరీత ధోరణులను తిరస్కరిస్తున్నట్టు చెబుతూ వచ్చింది. జాతీయకరణకు సూత్రరీత్యా తాను వ్యతిరేకిని కానని, జాతీయ ప్రయోజనాలకు అవసరమైతే జాతీయకరణకు తాను సుముఖమేనని పూర్వపు కాంగ్రెసు ఎన్నోసార్లు ఉద్ఘాటించింది.

సరిగా ఇవే మాటలనే కాదా రాజ్యసభలో ప్రధాని చెప్పింది? అయినప్పుడు పాత కాంగ్రెసు అభివృద్ధి నిరోధకమని ప్రధాని గత సంవత్సరంలో అంతగా ఎందుకు ప్రచారం సాగించారు? కాంగ్రెసును రెండు పార్టీలుగా ఎందుకు చీల్చివేశారు? సిద్ధాంతరీత్యా ఆమె విధానానికీ, పాత కాంగ్రెసు విధానానికి భేదమేమీ లేదని నిన్నటి ఆమె ప్రసంగం వ్యక్తం చేయడంలేదా?

కడచిన ఎనిమిది నెలలలో ప్రధాని గైకొన్న ఒకే తీవ్ర చర్య—ఎన్నిసార్లు చెప్పుకున్నా—బ్యాంకుల జాతీయకరణ మాత్రమే. ఇంకా పెక్కు పరిశ్రమలను, సంస్థలను జాతీయం చేయాలంటూ రాష్ట్రపతి ప్రసంగంపై అభినందన తీర్మానానికి వచ్చిన సవరణలను ఆమె త్రోసిపుచ్చారు. విచక్షణారహితంగా జాతీయం చేయడం తగదన్న పాత కాంగ్రెసు విధానానికి దీనికి తేడా ఏమున్నది?

కొత్త బడ్జెట్‌లో 35 కోట్ల మేరకు ప్రత్యక్షపు పన్నులను ప్రధాని విధించి వుండవచ్చు. కాని, ఈ బడ్జెట్‌కంటె మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి బడ్జెట్లే ఎక్కువగా వాణిజ్య, పారిశ్రామిక వర్గాల అసంతృప్తికి, ఆగ్రహానికి గురిఅవుతూ వుండేవి కావా?

బ్యాంకుల జాతీయకరణనైనా పాత కాంగ్రెసు నాయకులలో పెక్కుమంది వ్యతిరేకించినట్టు నిదర్శనంలేదు. సోషల్ కంట్రోల్ విధానానికి మరికొంత వ్యవధి ఇవ్వాలని మాత్రమే వారు కోరారు. ప్రధాని సయితం ఆకస్మికంగా చర్య గైకొనేవరకు బ్యాంకుల జాతీయకరణను గురించి పట్టుదల చూపలేదు. జాతీయకరణ ఒక ఆయుధమని ఆమె నిన్నటి ప్రసంగంలో పేర్కొన్నారు. నిజమే. దాన్ని తన ప్రత్యర్థులపై ఒక రాజకీయాయుధంగానే ఆమె ప్రయోగించినట్టు, అప్పుడేకాదు, ఇప్పుడుసయితం విస్పష్టంగా విదితం కావడం లేదా?

ఏమైనా, ఒకందుకు మాత్రం సంతోషించవలసి వుంది. ప్రధాని ప్రసంగాన్ని బట్టి పాత కాంగ్రెసుకు, కొత్త కాంగ్రెసుకు సిద్ధాంతరీత్యా విభేదాలు లేవని, కాంగ్రెసులో చీలికకు అవి కారణం కావని వెల్లడైంది. గత సంవత్సరంలో తాను చేతలలో కాకపోయినా మాటలలో వ్యక్తం చేసిన తీవ్ర వైఖరిని చాలవరకు ప్రధాని సడలించుకున్నారు. జాతీయకరణ, ప్రజాస్వామ్యం, సోషలిజం మొదలైన విషయాలపై తమ మధ్యమ మార్గాన్ని విశదం చేశారు. మరొకసారి ఎప్పుడో తమ వ్యక్తిగత ప్రయోజనాలకు అవసరమైతే తప్ప, ఇప్పటిలో, జాతీయకరణవంటి తీవ్రాయుధాల జోలికి ఆమె వెళ్ళరనే ఆశించవచ్చునేమో!

"కౌన్సిల్‌ను రద్దు చేయడం మంచిది"

బడ్జెట్‌పై చర్చ సందర్భంలో శ్రీ రాఘవాచారి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3— విద్యావికులైన నిరుద్యోగులు రాష్ట్రంలో చాలా అధిక సంఖ్యలో వున్నారని, వారికి ఉద్యోగావకాశాలు వుండేవిధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని మాజీ మంత్రి శ్రీ పట్టాభి రామారావు నిన్న శాసనమండలిలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో నేడు అసమానమైన అభివృద్ధి జరుగుతుందని, ఒక వైపున హైదరాబాద్ బాగా అభివృద్ధి చెందుతుంటే, రాష్ట్రంలోని మిగతా మూడు ప్రాంతాలు అశ్రద్ధ చేయబడినాయని, కాబట్టి అభివృద్ధి చెందని ప్రాంతాలకోసం ఒక సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని ఆయన సూచించారు.

ఉపాధ్యాయుల వేతన స్కేళ్ళను వెంటనే పెంచాలని, అసంతృప్తి చెందిన ఉపాధ్యాయుడు జాతికి అత్యంత ప్రమాదకారి అని ఆయన హెచ్చరించారు.

శాసన మండలివలన ప్రయోజనం తీరిపోయింది గాబట్టి శాసనమండలిని రద్దు చేయాలని శ్రీ వి.పి. రాఘవాచారి అన్నారు. శాసనసభ్యుని సరాసరి వయసుకన్న తక్కువ సగటు వయసు గల సభ్యులు వున్నట్టి శాసన మండలిని "పెద్దల సభ" అని పిలవడంలో అర్థం లేదు. పదవులు లేని వారికి రాజకీయ పునరావాసాన్ని కల్పించడానికి మాత్రమే శాసన మండలి ఒక సాధనంగా వినియోగింపబడుతోందని శ్రీ రాఘవాచారి విమర్శించారు.

కేంద్ర బడ్జెట్‌లోగాని, రాష్ట్ర బడ్జెట్‌లో గాని, సామాన్యమానవుడు ఆశించిన సోషలిజం మాత్రం కనిపించడంలేదని, చేతలకి మాటలకు వాగ్దానాలకి అవధులకి హస్తిమశకాంతర మంత భేదం కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేసే ప్రస్తావన కేంద్ర బడ్జెట్‌లో లేనేలేదు. నిరంతరం పెరుగుతున్న ప్రభుత్వ ఋణాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి పట్టిన జాడ్యాన్నే సూచిస్తున్నాయి అని ఆయన విమర్శించారు.

తిరిగి ఆందోళనకొనసాగించడానికి తెలంగాణా విద్యార్థులు తీసుకొన్న నిర్ణయాన్ని గురించి ప్రస్తావించి, విద్యార్థులు తమ జీవితాలను పాడుచేసుకోకూడదని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సంవాదనకన్నా, వారి చదువు సంధ్యలు ముఖ్యమని. ఆందోళనలో విద్యార్థులు పాల్గొనకుండా ప్రత్యేక తెలంగాణా నాయకులు కృషి చేయగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

"ఏడుమూడు లక్షల మంది తెలంగాణా విద్యార్థులు, అంటే ఒక తరానికి తరమే భవిష్యత్తులో ఏ విధంగా రూపం దాలుస్తారో అన్నదే సాధ్యం. వారిలో విపరీతమైన ద్వేషం రగుల్కొల్పబడింది" అని ఆయన తన విచారాన్ని వ్యక్తంచేశారు. రాజకీయ కల్లోలానికి యువకతరం గురికాకుండా చూసుకోవడమే, ప్రతి రాజకీయ నాయకుని అత్యంత ప్రధానమైన కర్తవ్యమని అభిభాషించారు.

నిరక్షరాస్యతను ప్రభుత్వం నిర్మూలించాలని, యువకులలోని నిరక్షరాస్యత, ఉత్పత్తి శక్తుల తీవ్రతను క్షీణింపచేస్తుందని ఆయన అన్నారు.

కేంద్ర బడ్జెట్‌లోని పన్నుల విధానం రాష్ట్ర శాసనసభలలో చర్చించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జె. రఘోత్తమరెడ్డి అన్నారు. పట్టాదారులకు పాస్ పుస్తకాలు ఇవ్వడానికి జరుగుతున్న ఆలస్యానికి ఆయన విచారం వెల్లడించారు.

"తప్పుడు రికార్డులను సృష్టించడం ద్వారా వేలాది ఎకరాల బంజరు భూమిని భూస్వాములకు కట్టబెడుతున్నారని" కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు ఆరోపించారు.

పార్లమెంట్ రద్దుకు ప్రధాని సలహా యివ్వవచ్చునా?

బ్యాంకుల జాతీయకరణవల్ల తనకు లభించిన ప్రజాభిమానాన్ని వుపయోగించుకొనడానికి అధికారపక్షం పార్లమెంటును రద్దుచేసి, జనరల్ ఎన్నికలను తీసుకురాగలదన్న ఊహాగానాలు ఇటీవల అధికమైనాయి.

అయితే, పార్లమెంటు రద్దు జరగకపోవచ్చునని చాలామంది భావిస్తున్నారు. లేకపోతే, ఈసారి బడ్జెటు సమావేశం శుక్రవారంనాడు ప్రారంభం కావాలని ప్రభుత్వం ఎందుకు నిర్ణయించింది? సాధారణంగా మొదటిరోజున రాష్ట్రపతి ప్రసంగం వుంటుంది. తర్వాత వచ్చే శని, ఆదివారాలలో పార్లమెంటు సమావేశం కాదు. అధికారులు పార్లమెంటు సమావేశం ఫిబ్రవరి 16 వ తేదీన (సోమవారం) ప్రారంభంకావాలని సలహాయివ్వగా, రాజకీయ శక్తులు దాన్ని ఫిబ్రవరి 20 వ తేదీకి (శుక్రవారం) మార్చాయి. రాష్ట్రపతి తన ప్రసంగంలోనే పార్లమెంటు రద్దు విషయం ప్రకటిస్తారని కొందరు భావించారు.

పార్లమెంటు రద్దుకు సలహా యివ్వడానికి ప్రధానికి అధికారం వున్నదని, దానిపై రాష్ట్రపతి తన వివక్షణాధికారమంటూ వుపయోగించడానికి వీలులేన్న అభిప్రాయంపైనే ఈ ఊహాగానాలన్నీ అల్లాపడ్డాయి. అయితే, ప్రధాని సలహా రాష్ట్రపతి ఈ విషయంలో వినితీరాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. రాష్ట్రపతి తన వివక్షణాధికారాన్ని ఈ సందర్భంలో ఉపయోగించాలనే రాజ్యాంగం పేర్కొంటున్నది. "ప్రజాప్రతినిధుల సభ (లోకసభ)ను రాష్ట్రపతి రద్దుచేయవచ్చు" అని రాజ్యాంగంలోని 85 వ సూత్రం రెండవ క్లాజు పేర్కొంటున్నది.

అయితే, ప్రధానికి పార్లమెంటు రద్దుకు అధికారం వున్నదని వాదించేవారు ఉల్లేఖించే 74 వ సూత్రం 1 వ క్లాజు ఇలా పేర్కొంటున్నది.

"రాష్ట్రపతికి తన విధుల నిర్వహణలో సలహా లిచ్చి, తోడ్పడడానికి ప్రధాని అధినేతగా ఒక మంత్రి వర్గం వుంటుంది"

అయితే, లోకసభ రద్దు వంటి నిర్దిష్ట విధులు రాష్ట్రపతికి కలవని ఈ సూత్రం చెప్పడం లేదు; లేక, ప్రధాని సలహాను రాష్ట్రపతి విని తీరాలని కూడా ఇది పేర్కొనడం లేదు.

అయితే, మన రాజ్యాంగం బ్రిటిష్ సంప్రదాయాలపై ఆధారపడి వున్నందువల్లను, ఇంతవరకు వచ్చిన రాష్ట్రపతులందరు ప్రధాని సలహాలను పాటించి సందువల్లను ప్రధాని కోరినప్పుడు పార్లమెంటు రద్దు జరగవలసిందేనన్న అభిప్రాయం ఏర్పడింది.

బ్రిటిష్ సంప్రదాయాలు

ఈఅభిప్రాయాన్ని బ్రిటిష్ సంప్రదాయాలు బలపరుస్తున్నాయి. తన యిష్టం వచ్చినప్పుడు పార్లమెంటును రద్దుచేయడమనేది బ్రిటన్‌లో ప్రధానిచేతిలో ఒక ఆయుధంగా పరిగణింపబడుతున్నది. తనప్రజాభిమానం పెరిగిందనుకుంటే, దాన్ని వుపయోగించుకోడానికి వీలుగా, కామన్సు సభలో తనకు మెజారిటి వున్నప్పటికీ, బ్రిటిష్ ప్రధాని కామన్సు సభ రద్దునుకోరి, దాన్ని సాధించవచ్చు. కిందటి జనరల్ ఎన్నికలలో ప్రజలు వ్యక్తులనుకాక, తన పార్టీని అభిమానించి ఓటులేసినందువల్ల కొందరు వ్యక్తులు తనకు వ్యతిరేకంగా ఓటులేసినా, తన పార్టీనుంచి మారినా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడానికి ఎన్నికలు జరిపించే హక్కు పార్టీ నాయకునిగా తనకు కలదని బ్రిటిష్ ప్రధాని వాదిస్తాడు.

1923 లోను, తిరిగి 1951 లోను ప్రధాని కోరినంతనే పార్లమెంటు రద్దుకావడాన్ని కొందరు

శ్రీ
ఆర్. నాగరాజన్

రాజ్యాంగ వేత్తలు సవాలు చేశారు. అయితే, రెండు సందర్భాలలోను బ్రిటిష్‌రాజు ప్రధాని అభీష్టం ప్రకారమే పార్లమెంటును రద్దుచేయడం జరిగింది. అంటే ప్రధాని కోరినదే తడవుగా పార్లమెంటు రద్దు కాగలదన్న సిద్ధాంతాన్ని ఆయన ధ్రువపరచినమాట.

1951 లో ఆ క్రితం సంవత్సరంచే జరిగిన జనరల్ ఎన్నికలలో కామన్సుసభలో స్వల్పమైన మెజారిటీని సంపాదించిన లేబర్ పార్టీ నాయకుడు అట్లీ ఎన్నికలు జరిగిన సంవత్సరానికే కామన్సు సభ రద్దును కోరి సాధించాడు. 1966లో అంతకుపూర్వం రెండు సంవత్సరాలుగా మాత్రమే అధికారంలోవున్న శ్రీ హెరాల్డ్ విల్సన్ కామన్సు సభ రద్దును కోరి... సాధించాడు.

కామన్‌వెల్త్ రాజ్యాల ఒరవడి

ఈ సందర్భంలో బ్రిటిష్ సంప్రదాయాన్ని కామన్‌వెల్త్ రాజ్యాలు అక్షరాల పాటిస్తూ వచ్చాయి. ఆస్ట్రేలియాలో 1914 నుంచి, కెనడాలో 1926 వరకు గవర్నర్-జనరల్స్ ఎప్పుడూ పార్లమెంటు రద్దు విషయమై ప్రధాని మాటను తిరస్కరించలేదు.

ప్రధాని అభ్యర్థనకు కెనడా గవర్నర్-జనరల్ తిరస్కృతి

1962 లో అప్పటి కెనడా గవర్నర్-జనరల్ లార్డ్ బయింగ్ పార్లమెంటు రద్దుకు ప్రధాని మెకంజీకింగ్ చేసిన అభ్యర్థనను నిరాకరించారు.

అయితే, ఇందుకు ఆ తర్వాత జరిగిన ఇంక్విరియల్ కాన్ఫరెన్స్‌లో ఆయనను మందిలించడం జరిగింది. గవర్నర్ జనరల్‌కు బ్రిటిష్ సార్వభౌమునికి మించిన అధికారాలులేవని ఆ సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో పేర్కొనబడింది. అంటే కెనడా గవర్నర్-జనరల్ తన అధికారాలను అతిక్రమించారని దీని భావం. తదుపరి వచ్చిన ప్రధాని పియెర్ ట్రూడో పార్లమెంటు రద్దును కోరగా, గవర్నర్-జనరల్ వెంటనే సమ్మతించారు.

అయితే, బ్రిటిష్ పద్ధతులపై పార్లమెంటరీ వ్యవస్థను నిర్మించుకొనడం వేరు; ఆ సంప్రదాయాలను పాటించడం వేరు. వాటిని మనం యథాతథంగా తప్పక పాటించాలని ఎక్కడాలేదు. బ్రిటన్‌లో సుస్థిరమైన రెండు పార్టీల పార్లమెంటరీ విధానం అమలులో వుంది. అక్కడ పార్టీల మార్పిడి అంటే అత్యహత్యాసదృశ్యమే. (అయితే, చర్చిల్ లిబరల్ పార్టీ నుంచి మారినా, కన్సర్వేటివ్ ప్రధాని కాగలిగాడనుకోండి)

ఇక్కడ మన స్థితివేరు. ఇక్కడ బహు రాజకీయ పక్షాలు వున్నాయి. మొన్న కాంగ్రెసు చీలిపోయే వరకు మన దేశంలోని ఏ ప్రతిపక్షానికి కూడా పార్లమెంటులో ప్రతిపక్షంగా గుర్తింపబడడానికి అవసరమైన ఎదింట ఒకటవవంటు స్థానాలయినా లోకసభలో లేవు. 1967 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు బలం 520 స్థానాలున్న లోకసభలో 282 కు తగ్గిపోయింది. అయినా, 52 స్థానాలు వచ్చిన ప్రతిపక్షం లేకపోయింది. మరి ఇప్పుడు దేశంలో వున్న బహు రాజకీయ పక్షాలన్నిటి- కాంగ్రెసు చీలికల దృష్ట్యా, చాలాకాలంవరకు మనకు అస్థిర ప్రభుత్వాలు తప్పనిసరి అని తేలుతున్నది. అయితే, ఎవరు ప్రధాని ఎవరో పార్టీ ఫిరాయింపులన్నారన్న నాటలో చీటికీ మాటికీ జనరల్ ఎన్నికలు తెచ్చిపెడితే ప్రజలు ఎన్ని జనరల్ ఎన్నికలను చూడవలసి వస్తుందో!

త్రిసూత్ర పథకం

ఇందుకు రాడీగా రాజనీతిజ్ఞులు త్రిసూత్ర పథకాన్ని రూపొందిస్తున్నారు. మొదటిది- అవసరమనుకుంటే, ప్రధాని తనకు మెజారిటీ వున్నప్పటికీ, పార్లమెంటు రద్దును కోరవచ్చు. రెండవది-పార్టీ ఫిరాయింపులవల్ల ప్రధాని మైనారిటీలో పడిపోతే, పార్లమెంటు రద్దునుకోరవచ్చు మూడవది-మిశ్రమ ప్రభుత్వానికి నాయకత్వం వహించే ప్రధాని ఆ మిశ్రమ ప్రభుత్వంలోని ఒక భాగస్వామిలో విభేదాంవల్ల మైనారిటీలో పడిపోతే, అప్పుడు పార్లమెంటు రద్దును కోరరాదు. ఇతర ప్రధాన పక్షాల మంత్రివర్గాన్ని నిర్మించడానికి వాటికి అవకాశం కల్పించాలి.

ఇక ప్రస్తుత విషయానికి వస్తే శ్రీమతి ఇందిరా గాంధిని 520 మంది సభ్యులున్న లోకసభలో 217 మంది సభ్యులుగల పార్టీ మాత్రమే బలపరచగలదు. అయితే, కమ్యూనిస్టు పార్టీ, డి. ఎమ్. కె. వంటి పార్టీలు ఆమెను సమర్థిస్తున్నవనుకోండి.

ఇలాంటి పరిస్థితులలో ఆమె పార్లమెంటు రద్దును సాధించగలదా? ఇప్పుడు కనక ఎన్నికలు జరిపితే, శ్రీమతి గాంధికి మెజారిటీ రావచ్చునని కేంద్ర గూఢచారి శాఖ సమర్పించిన నివేదిక వల్ల లేదంటకు.

కాగా, మధ్యంతరపు ఎన్నికలు జరపడానికే శ్రీమతి గాంధి సుముఖంగా వుండడం సహజం. అయితే, ఇది ఎప్పుడు జరుగుతుంది? ఆమె సలహాను రాష్ట్రపతి శ్రీగిరి పాటిస్తారాఅన్నదే ప్రశ్నలు.

"అస్సాం-బెంగాల్ తీవ్రవాదుల మధ్య సంబంధాలు నిజమే"

—లోకసభలో మంత్రి శ్రీ చవాన్ ధ్రువీకరణ

న్యూఢిల్లీ, మార్చి 3—

చైనా నుంచి ఆయుధాలను, అజ్ఞాత నాగవిద్రోహుల సంచి మందుగుండు సామగ్రిని పొందిన అస్సాం తీవ్రవాదులకు, పశ్చిమ బెంగాల్‌లోని తీవ్రవాదులకు మధ్య సంబంధాలున్నమాట నిజమేనని కేంద్ర హోంమంత్రి శ్రీ చవాన్ నేడు లోకసభలో ధృవపరచారు.

శ్రీయుతులు ఎస్. ఎమ్. కృష్ణా (పి. ఎస్. పి.) మరో నలుగురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తెస్తూ ప్రవేశపెట్టిన ఒక తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ చవాన్ పై విషయం తెలిపారు.

అయితే కలకత్తాలోని అంతర్గతపార్టీ కొట్లాటలకు ఇతర కల్లోలాలకు సంబంధించిన వ్యక్తులకు చైనా, పాకిస్తాన్‌ల నుంచి పెద్దఎత్తున ఆయుధాలు సర్లయి అవుతున్నట్లు తనకేమీ సమాచారం లేదని శ్రీ చవాన్ అన్నారు.

నేటి సభలో అస్సాం బెంగాల్‌లోని శాంతి భద్రతల సమస్య ప్రాధాన్యత వహించింది.

ప్రస్తుత పరిస్థితులలో కేంద్రం ఏ చర్య తీసుకొన్నా రాజకీయ స్థాయిలో వుండాలిగాని అక్కడ ఇన్ని సంఘటనలు జరిగాయని చెప్పే లెక్కలపైన ఆధారపడరాదని శ్రీ చవాన్ అన్నారు.

"శాంతి భద్రతలు క్షీణిస్తున్నమాట నిజమే"

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలు త్వరితంగా క్షీణిస్తున్నమాట నిజమేనని శ్రీ చవాన్ అంగీకరించారు. ఇది దేశానికే ఆందోళనకర సమస్య అన్నారు.

అయితే అక్కడ చట్టబద్ధంగా ఏర్పడ్డ ప్రభుత్వం. శాసనసభ వున్నాయని సభవారు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర పరిస్థితిపై బహిరంగంగానే ప్రస్తావిస్తున్నారని, ఇంతకూ ముఖ్యమంత్రి ఏమి చేయదలచారన్నదానిపై ఎక్కువ ఆధారపడి వుందని శ్రీ చవాన్ అన్నారు.

ఇంతకూ పశ్చిమ బెంగాల్‌లో కేంద్రం జోక్యం చేసుకొంటుందా లేదా అన్న దానిపై ఆయన ఇదమిత్థంగా వ్యాఖ్యానించడానికి ఒప్పుకోలేదు.

అప్పుడు శ్రీ నాథ్‌పాయ్ (పి. ఎస్. పి.) లేచి, కేంద్రం జోక్యం చేసుకోడానికి బెంగాల్‌లో రాజ్యాంగం ఎంతవరకు దిగజారాలో తెలుసుకో గోరుతున్నానన్నారు.

పశ్చిమ బెంగాల్ తీవ్రవాదులకు కొద్ది మొత్తాల్లోనే ఆయుధాలు అందినట్టు తెలుస్తోందన్న శ్రీ చవాన్ ప్రకటనపు ఆయన ఆశ్చర్యం తెలిపారు. ప్రజల్ని భయభ్రాంతుల్ని చేయడానికి కొద్ది ఆయుధాలు చాలవా అని ప్రశ్నించారు.

దానిపై శ్రీ చవాన్ మాట్లాడుతూ, తాను చెప్పిన "కొద్దిపాటి" అన్నమాటకు అర్థం తేలికరకం ఆయుధాలకు భారీ ఆయుధాలకు మధ్య తేడావున్నదని అన్నారు.

శ్రీకాకుళం జిల్లా అడ్‌హాక్ కమిటీ

ప్రదేశ్ ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యవర్గంచే ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 3— రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ శ్రీ ఆర్. లక్ష్మీనరసింహారావు కన్వీనర్‌గా శ్రీకాకుళం జిల్లా అడ్‌హాక్ కమిటీని మొన్న ఇక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఏర్పాటు చేశారు.

విశాఖపట్నం పట్టణ కాంగ్రెస్ కమిటీకి, జిల్లా కాంగ్రెస్ కమిటీ హోదా ఇవ్వడానికి కూడా ఆ సమావేశంలో నిర్ణయించారు. ఇక నుంచి ఆ కమిటీని నగర కాంగ్రెస్ కమిటీగా పరిగణిస్తారు.

మధ్యప్రదేశ్ అధికార కాంగ్రెస్‌లో విభేదాలు

తిరుగుబాటు వర్గీయులచే సంతకాల ఉద్యమం ప్రారంభం

భోపాల్, మార్చి 3 — శుక్లా మంత్రి వర్గంలో సర్దుబాట్లు చేయడానికి ప్రధాన మంత్రి జోక్యం కలిగించుకోవాలని కోరుతూ. మధ్యప్రదేశ్ అధికార కాంగ్రెస్‌లోని తిరుగుబాటుదార్లు సంతకాల ఉద్యమం ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

ప్రధాన మంత్రికి సమర్పించనున్న మెమొరాండంలో, భూస్వామ్య అభివృద్ధి నిరోధక బొత్తును, శ్రీ ఎస్. సి. శుక్లా నాయకత్వాన వున్న ప్రస్తుత మంత్రి వర్గం సమర్థవంతంగా ఎదుర్కొనలేదని వాదించారు.

మధ్యవర్తిత్వానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను ఒప్పించడంలో విఫలమైన తరువాత, తిరుగుబాటుదార్లు ఈ సంతకాల ఉద్యమం ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న రాత్రి ప్రసంగించిన తరువాత, పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మధ్యవర్తిత్వం వహించవలసిన వివాదం వున్నట్టు తాను భావించలేదని చెప్పారు.

తమిళనాడు రాజకీయ మహాసభ

మద్రాసు, మార్చి 3— రెండు రోజుల పాటు జరిగే తమిళనాడు అధికార కాంగ్రెస్ రాజకీయ మహాసభ వచ్చే ఏప్రిల్ 18 వ తేదీన తంజావూరుజిల్లా మన్నారు గుడిలో జరుగుతుందని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రారంభోత్సవం చేస్తారని, తమిళనాడు అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం మొన్నఇక్కడ చెప్పారు.

మహాసభ రెండవ రోజున ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగించవచ్చునని కూడా ఆయన చెప్పారు.

కేరళ భూసంస్కరణల చట్టం

రిట్ పిటీషన్‌కు సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 3—ఇటీవలే రూపొందించిన కేరళ భూసంస్కరణల చట్టం రాజ్యాంగ ప్రతిపత్తిని సవాలుచేస్తూ దాఖలు చేసిన రిట్ పిటీషన్‌ను సుప్రీంకోర్టు విన్న అనుమతించింది.

అయితే చట్టం అమలును నిలుపుదల చేసేందుకు తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వును మంజూరుచేయలేదు.

కలుషిత ఆహారం ఫలితంగా 200 మంది అస్వస్థత

గుజరాత్‌లో దుర్ఘటన

రాజకోట, మార్చి 3 - అమ్రేలీ జిల్లాలో జఫ్రాబాద్ పట్టణంలో నిన్న ఒక వివాహ మహోత్సవం సందర్భంగా జరిగిన విందులో ఆహారం భుజించిన తర్వాత రెండు వందల మందికి పైగా వ్యక్తులు హఠాత్తుగా అస్వస్థులైనారని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

విషాహారం సేవించారేమోననే అనుమానంపై తక్షణమే వారికి చికిత్స చేశారు. వారి పరిస్థితి మెరుగవుతున్నదని తెలుస్తున్నది.

హోనులూలులో ప్రపంచ విద్యా మహాసభ

హైదరాబాద్, మార్చి 3— హోనులూలులో జరుగబోయే ప్రపంచ విద్యామహాసభకు హాజరవడానికి ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎల్. వి. రాజగోపాల్‌ను ఎన్నికచేశారు.

ఇండోర్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ కె. ఎల్. జోషీతోపాటు శ్రీ రాజగోపాల్ ఈ మహాసభకు హాజరవడానికి ఫిబ్రవరి 25 వ తేదీన మనదేశం నుంచి బయలుదేరారు.

నౌకా ఎళాధిపతిగా మొన్న పదవీ స్వీకరించిన అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా, ఆ పదవి నుంచి విరమిస్తున్న శ్రీ ఏ.కె. చటర్జీలో కరచాలనంచేస్తున్న దృశ్యం

జనవాక్కు

పెరిగిపోయిన నూలు ధరలు

ఇటీవల ప్రతి నూలును విపరీతంగా యదేచ్ఛగా, నిరాటంకంగా ఎగుమతి చేయడంవల్ల నూలు ధరలు అనూహ్యమింతంగా పెరిగిపోతూ, దాని పరిణామం చేనేత పరిశ్రమపై దారుణంగా ఎదురై, ఇదొక విషమ సమస్యగా తయారవుతున్నది.

పక్షం రోజులలోనే 20 నెంబరు నూలు ధరలు పెట్టె ఒక్కంటికి 25 రూపాయల నుంచి 34 రూపాయలవరకు మిగతా 40, 60, 80, 100 నెంబర్ల నూలు ధరలు పెట్టె ఒక్కంటికి ఎనిమిది రూపాయల నుంచి పది రూపాయల వరకు పెరిగిపోయాయి.

అసాధారణం, అక్రమమైన నూలు ధరల పెరుగుదల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకే ఎన్నో కష్ట నష్టాలకు లోనయిన చేనేత పారిశ్రామికులు మరింత కరినమైన పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తున్నది.

తాము తయారుచేసే వస్త్రాల ధరలు ఎడిపోతూ పారిశ్రామికులే ప్రతికూలం గిడ్డుగా వుండగా, ఇటీవలి తుపాను ప్రమాదం వల్ల ఆర్థికంగా చితికిపోయిన పారిశ్రామికులను ఈ నూలు ధరలు మరింత అగాధంలో దిగజార్చుతున్నాయి.

ఈ పరిస్థితిని పరిశీలించి తగు చర్యలను తీసికొనకపోతే మొత్తం ఈ పరిశ్రమే తీవ్ర పరిణామానికి లోనుకాకతప్పదు.

ప్రభుత్వంవారు ప్రస్తుత పరిస్థితులను అవగాహనకి తెచ్చి, చేనేత పరిశ్రమకు నూలు సరసమైన ధరలు లభించేటట్టు తగు చర్యలు తీసికోవడమని విజ్ఞప్తి చేస్తున్నాను.

బి. శ్రీరాములు,
అధ్యక్షుడు, కేంద్ర చేనేత సహకార సంఘం, హైదరాబాద్.

స్టేట్ బ్యాంకి గుమాస్తాల సమ్మె

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ, కొన్ని పరిసర గ్ర

కాంగ్రెస్ ఎన్నికల చిహ్నం

ప్రాథమిక సభ్యుల ఆస్తి అని ప్రతిపక్ష కాంగ్రెస్ న్యాయవాది వాదన

న్యూఢిల్లీ, మార్చి 3— కాడి, జోడెద్దుల ఎన్నికల చిహ్నం, కాంగ్రెసు సంస్థ ప్రాథమిక సభ్యుల హక్కు అని ప్రతిపక్ష కాంగ్రెసు న్యాయవాది శ్రీ ఆర్. పి. కపూర్ నిన్న ఎన్నికల చిహ్నాలవివాదం పైతీరిగి విచారణ ప్రారంభమైనప్పుడు ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్ వర్మతో చెప్పారు.

ఈ ఆస్తి హక్కును ఎవరూ తీసుకోలేరని, ఈ విషయంలో ఎన్నికల కమిషన్‌కు విచారించే అధికారంలేదని, సివిల్‌కోర్టులకు మాత్రమే విచారించే హక్కు వుందని శ్రీ కపూర్ వాదించారు.

విచారణ తిరిగి వచ్చే ఆరవతేదీన జరుగుతుంది.

ఆస్ట్రియా ఎన్నికలలో సోషలిస్టు పార్టీకి 81 సీట్లు

వియన్నా, మార్చి 3— ఆస్ట్రియా జనరల్ ఎన్నికలలో ఆస్ట్రియన్ సోషలిస్టు పార్టీకి 81 స్థానాలు లభించాయి. పార్లమెంటుకు ఎన్నిక కావలసిన వారు మొత్తం 165 మంది.

క్రిస్టియన్ డెమోక్రట్ పాప్యులిస్టు పార్టీ, (పాలకవర్గం పార్టీ)కి 78 సీట్లు వచ్చాయి.

బిల్లా సంస్థల ఆఫీసుల తరలింపు సమస్య

పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు బెంగాల్ కార్మిక మంత్రి శ్రీ ఘోష్ వెల్లడి

పారిశ్రామిక రంగం పరిస్థితిపై అంచనాలో శ్రీ అజయ్ ముఖర్జీ, శ్రీ జ్యోతిబసు మధ్య విభేదాలు

కలకత్తా, మార్చి 3—

కొన్ని బిల్లా సంస్థల కేంద్ర కార్యాలయాలను పశ్చిమ బెంగాల్ నుంచి ఇతర రాష్ట్రాలకు తరలించే సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ కె. పి. ఘోష్ నిన్న పశ్చిమ బెంగాల్ శాసనసభలో చెప్పారు.

సావధాన తీర్మానానికి సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ, ఉపముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబసు ఈసమస్యను గురించి శ్రీ కె.కె. బిర్లా, శ్రీ బి.ఎం. బిర్లాలతో గత వారాంతంలో చర్చలు జరిపారని, కాని, సంతృప్తికరమైన పరిష్కారం ఏదీ కుదరలేదని శ్రీ ఘోష్ చెప్పారు.

ఈ సమస్య పరిష్కారానికి ఉపముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబసు బిర్లా సంస్థల యజమానులు, కార్మిక సంఘాల ప్రతినిధులతో నేడు చర్చలు జరుపుతారని రాష్ట్ర కార్మిక శాఖ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన తమ పరిశ్రమలకు సంబంధించిన కలకత్తాలోని కేంద్ర కార్యాలయాలన్నిటిని బిర్లాలు మూసివేయవచ్చునని ప్రభుత్వానికి సమాచారం తెలిసిందని శ్రీ ఘోష్‌చెప్పారు.

"ఆత్మహత్యా చర్య" అని శ్రీ అజయ్‌ముఖర్జీ విమర్శ

రాష్ట్రంలోని పారిశ్రామిక రంగంలో పరిస్థితుల ఎట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ తన అసంతృప్తిని వెల్లడించి, కార్మిక నాయకులు అనుసరిస్తున్న విధానంవల్ల, ఇక్కడనుంచి కార్యాలయాలు తరలించడానికి దారితీస్తున్నదని అది "ఆత్మహత్యా" విధానమని అన్నారు.

అసెంబ్లీ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ, కార్మికనాయకులు అనుసరిస్తున్న విధానం, రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమైనదని, అందువల్లనే, పెక్కు పరిశ్రమలు ఇక్కడ నుంచి తరలించడం జరిగిందని శ్రీ ముఖర్జీ చెప్పారు.

రాష్ట్రంలోని పారిశ్రామిక పరిస్థితిపై విభేదాలు

రాష్ట్రంలోని పారిశ్రామిక పరిస్థితిపై అంచనాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ముఖర్జీ, ఉప ముఖ్యమంత్రి శ్రీ బసు విభేదించారు.

రాష్ట్రంలోని పారిశ్రామిక పరిస్థితి అధ్వాన్నంగా వుందని శ్రీ ముఖర్జీ భావిస్తే, పారిశ్రామిక పెట్టుబడులు, వాణిజ్య వర్గాలు పని చేయడానికి వీలులేనంతగా పరిస్థితి చెడిపోలేదని శ్రీ బసు భావించారు.

రాష్ట్రంలోని పరిశ్రమలు మూతబడడానికి, ఇతర రాష్ట్రాలకు తరలించడానికి కారణం కార్మికులు, వారి సంఘాలు అని శ్రీ ముఖర్జీ నిందించారు.

ఈ సమస్య విషయంలో తాను జోక్యం కలిగించుకోనని శ్రీ ముఖర్జీ చెప్పారు. కాని, తమ ఇబ్బందులను గురించి ఇంతకు ముందే తనకు ఎందుకు చెప్పలేదని తాను బిర్లాలను అడిగానని శ్రీ బసు చెప్పారు.

ఈ సమస్యను గురించి తన్న చెప్పినట్టయితే, ఎప్పుడో పరిష్కారం చేసి వుండేవాడిని కూడా అని శ్రీ బసు వారితో చెప్పారు.

పత్రికా విలేకరుల చర్యపై శ్రీ జ్యోతిబసు విమర్శ

(శ్రీ బి. ఎం. బిర్లాతో గత శుక్రవారం నాడు చర్చలు జరపడానికి తాను దక్షిణ కలకత్తా వెడుతున్నప్పుడు కొంతమంది పత్రికా విలేకరులు, పొటోగ్రాఫరు తన కారును వెంబడించినందుకు శ్రీ జ్యోతిబసు విస్మయం వ్యక్తంచేశారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, "నన్ను అనుసరించవద్దని చెప్పినప్పటికి, నా కారును అనుసరించారు. మిమ్మల్ని అపమని పోలీసులకుగాని, స్థానిక యువకులకు గాని చెబితే ఏమిజరిగి వుండేది?" అని ఆయన ప్రశ్నించారు.

వృత్తిధర్మాన్ని నిర్వర్తించడానికి తాము వచ్చామని ఒక విలేకరి అనగా, "ఆ విధంగా మీరు చేస్తే, రాజకీయంగా అవసరమైన చర్యలను నేను తీసుకోవలసివస్తుంది" అని శ్రీ బసు కోపంతో అన్నాడు.

పార్వర్డ్‌బ్లాక్ పక్షనాయకుడు (శ్రీ నరళదేవ్ ఈ విషయాన్ని నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రస్తావించి, "మార్క్సిస్టు నాయకుని పానిస్టు దోరణిని ఇది బయటపెట్టింది"అని వ్యాఖ్యానించారు.

బర్ద్వాన్ జిల్లాలోని మెమారీ పోలీసు స్టేషన్ ప్రాంతంలోని నదీపూర్ గ్రామం మొత్తం మార్క్సిస్టుల ముష్టిడిలో వుందని ముఖ్యమంత్రి (శ్రీ) అజయ్‌ముఖర్జీ చేసిన ప్రకటనను (శ్రీ జ్యోతిబసు నిన్న ఖండించారు. తొందరపడి పత్రికలలో ప్రకటన చేసినందుకు శ్రీ ముఖర్జీ చర్యను శ్రీ బసు విమర్శించారు.

ఢిల్లీలో యస్. యస్. పి. నాయకత్వాన జనవాణి దినోత్సవం

హైదరాబాద్, మార్చి 3— న్యూఢిల్లీలో ఏప్రిల్ ఆరవ తేదీన సంయుక్త సోషలిస్టు పార్టీ నిర్వహిస్తున్న "జనవాణి దినోత్సవం"లో పాల్గొనదలచిన హైదరాబాద్, విజయవాడ వాసులు మార్చి 10 వ తేదీలోపల పార్టీ కార్యాలయంనుంచి వివరాలు తెలుసుకోవలసిందిగా కార్యదర్శి శ్రీ యమ్. మాధవరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

వార్షిక బడ్జెట్‌ను (1970—71) బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ముందు దాన్ని పరిశీలిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

పరిశ్రమ జాతీయకరణపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు

ఆర్థిక విచ్ఛిత్తికి దారితీస్తుందని ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యుడు శ్రీ చినాయ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 3—

తమ అధీన ప్రాంతంలోని ఏ పరిశ్రమనైనా జాతీయంచేసే హక్కు ప్రతి రాష్ట్రానికి ఉందన్న సిద్ధాంతాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బాబూభాయ్ ఎం. చినాయ్ నిన్న రాజ్యసభలో ప్రసంగిస్తూ విమర్శించారు.

అటువంటి చర్యవల్ల దేశంలోని వివిధ ప్రాంతాలలో విభిన్న ఆర్థిక విధానాలకు దారితీస్తుందని, ఆర్థిక విచ్ఛిన్నతతో అది అంతమౌతుందని కూడా ఆయన హెచ్చరించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ చినాయ్ ఈ హెచ్చరిక చేశారు. మిశ్రమ ఆర్థిక విధానాన్ని విచ్ఛిన్నం చేయడమే కాకుండా, ప్రజాస్వామిక విధానాన్నే విచ్ఛిన్నం చేస్తుందని ఆయన చెప్పారు.

రెండు దశాబ్దాల అభివృద్ధి తరువాత కూడా దేశంలో స్థిరమైన ఆర్థిక విధానం ఆవిర్భవించనందుకు శ్రీ చినాయ్ తమ విచారం వ్యక్తంచేశారు. రాజకీయ ఉద్దేశాలతోనే ఎక్కువ విధాన మార్పులు జరిగాయని ఆయన ఆరోపించారు.

ప్రీవీపర్సుల రద్దు సమస్య

మాజీ రాజాల ప్రీవీపర్సుల రద్దు ప్రతిపాదనను ప్రస్తావించి, ప్రతి రాజా రోయి నప్పుడల్లా ప్రీవీపర్సులు, ప్రత్యేక సౌకర్యాలు తగ్గిపోతూ వుంటాయికాబట్టి అటువంటి చర్య ఒకవంతంగా ఎందుకు తీసుకోవాలో తనకు అర్థం కావడం లేదన్నారు. అది సహజంగా పోతాయని తాను భావిస్తున్నానన్నారు.

రాజాలలో చేసుకున్న పవిత్రమైన ఒప్పందాన్ని నిరాకరించడం ద్వారా ప్రభుత్వం భారతదేశంలోని కొన్ని వర్గాల విశ్వాసాన్ని కోల్పోవడమే కాకుండా, విదేశాలలోని భారతీయ స్నేహితుల విశ్వాసాన్ని కూడా ప్రభుత్వం పోగొట్టుకుంటుందని ఆయన చెప్పారు.

శ్రీ గురుచరణ్ సింగ్ విమర్శ

అకాలీదళ్ సభ్యుడు శ్రీ గురుచరణ్‌సింగ్ మాట్లాడుతూ, వ్యవసాయదారులకు ప్రభుత్వం ఇవ్వవలసినవి పలకడం మినహా, ప్రయోజనం కలిగేది వారికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. వ్యవసాయ ఉత్పత్తులకు చెల్లిస్తున్న ధర, ఏ మాత్రం చాలదని ఆయన చెప్పారు.

ఆస్తిహక్కు సమస్య

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులనుంచి ఆస్తి హక్కును తొలగించాలని అధికార కాంగ్రెస్ సభ్యుడు ఒకరు కోరారు.

స్వతంత్రపార్టీ సభ్యుని విమర్శ

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ సుందర్ రామ్ ప్రసంగిస్తూ, పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలు పరిస్థితి ప్రమాదకరంగా ఉంటుందని, ఆ రాష్ట్ర ప్రభుత్వంలో కేంద్రం లాబాదీ పడుతున్నదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వంపై పోడెమోస్ యూనియన్ ప్రభావం పెరగడంవల్ల ఆయన ఆందోళనను వ్యక్తం చేశారు.

అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. పి. సిన్హా మాట్లాడుతూ, ఉభయరాష్ట్రాల మధ్య ఉన్న సరిహద్దు వివాదాన్ని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో కలసి పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలని మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులకు విజ్ఞప్తిచేశారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ జగత్ నారాయణ్ ప్రసంగిస్తూ, చైనా, పాకిస్తాన్ ఆక్రమించుకొన్న భారతీయ భూ భాగాన్ని తిరిగి స్వాధీనంచేసుకోవడానికి తీసుకునే చర్య గురించి రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావించనందుకు విచారం వెలిబుచ్చారు. న్యాయస్థానాలపై వినవస్తున్న వ్యాఖ్యలవల్ల పశ్చిమ బెంగాల్‌లోని శాంతి భద్రతలపట్ల ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

"నిబంధనల మేరకు పని" ఉద్యమం

ఎయిర్ ఇండియా ఆఫీసర్ల చే

బొంబాయి, మార్చి 3— తమ గ్రేడులలో పెరుగుదలను అమలుజరపడంలో విమాన సంస్థ పాలకవర్గం విఫలం కావడం పట్ల నిరసనగా ఎయిర్ ఇండియాకు చెందిన దాదాపు అరు వందల మంది ఆఫీసర్లు దేశ వ్యాప్తంగా నిన్న ఉదయం నుంచి "నిబంధనల మేరకు పని" ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థల ఆఫీసర్ల (గ్రేడుల మార్పు ప్రస్తుతమున్న వ్యత్యాసాన్ని తొలగించవలసిందిగా కడచిన డిసెంబర్ నెలలో ఎయిర్ ఇండియా డైరెక్టర్ బోర్డు నిర్ణయం గైకొన్నట్టు ఈ సంస్థ ఆఫీసర్ల సంఘం కార్యదర్శి శ్రీ ఫ్రెడర్ ఫ్రాన్సిస్ చెప్పారు.

ఎయిర్ ఇండియా సంస్థ ఆఫీసర్ల స్కేలు రు. 485 తో ప్రారంభమై గరిష్ట వేతనాన్ని రు. 870 తో అంతం అవుతుందని. కాగా ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఆఫీసర్ల స్కేలు రు. 640 తో ప్రారంభమై రు. 1170 తో అంతంకాగలదని శ్రీ ఫ్రాన్సిస్ వివరించారు.

ప్రాథమిక హక్కుల పరిశీలనకు కొత్త రాజ్యాంగ పరిషత్తు

శ్రీమతి తారకేశ్వరి సిన్హా సూచన

చండీగఢ్, మార్చి 3— రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సవరించే హక్కు పార్లమెంటుకు వుందాలా ఆక్కరలేదా అన్న విషయం పరిశీలించే నిమిత్తం కొత్త రాజ్యాంగ పరిషత్తును సమావేశపరచాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి తారకేశ్వరిసిన్హా సూచించారు.

"మానవ హక్కులను పెంపొందించడంలో భారతీయ పార్లమెంటు పాత్ర" అన్న అంశంపై ఒక గోష్ఠి కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ప్రజలచే ఎన్నుకోబడే రాజ్యాంగ పరిషత్తు ప్రాథమిక హక్కులకు సంబంధించిన మొత్తం సమస్యను పరిశీలించవలసి వుంటుందని ఆమె అన్నారు.

దేశంలో పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వం వుండాలా లేక ప్రెసిడెంట్ పద్ధతి ప్రభుత్వం ప్రవేశపెట్టాలా అన్న విషయం కూడా ఈ రాజ్యాంగ పరిషత్తే నిర్ణయించాలని ఆమె సూచించారు.

దేశంలోని అల్ప సంఖ్యాకవర్గాలవారిపై ప్రాథమిక హక్కుల ప్రభావం చాల ఎక్కువగా వుంటుందని అందువల్ల వీటిని తిరిగి రాజ్యాంగ పరిషత్తు పరిశీలించాలని. పార్లమెంటు కాదని ఆమె వివరించారు.

పోలీసు రక్షణలో ఉత్తర కర్ణాటకలో రైళ్ళ ప్రయాణం

మైసూరు - మహారాష్ట్ర ఆందోళన ప్రభావం

బెంగుళూరు, మార్చి 3— మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై ఆందోళన ఉత్తర కర్ణాటక ప్రాంతాలలో హింసాయుతంగా పరిణమించడంతో ఆ ప్రాంతాలగుండా పయనించే అన్ని రైళ్ళకు సాయుధ రక్షణ ఏర్పాటుచేశారు.

కడచిన వారం రోజులుగా రైల్వే అస్తులపై తరచు దాడులు జరుగుతున్నందున రాష్ట్ర పోలీసుల సహాయాన్ని రైల్వే అధికారులు కోరారు.

నిన్న ధార్వార్‌కు దక్షిణంగా దాదాపు 75 కిలోమీటర్ల దూరంలో హుబేరి వద్ద బెంగుళూరు, పూనా మెయిల్‌పై అల్లరి మూక దాడిచేసినప్పుడు సరిహద్దు ఆందోళన తీవ్రంగా పరిణమించింది.

బెంగుళూరునుంచి ఉత్తరంగా వెళ్ళే అన్ని రైళ్లు నిర్ణీత కాలంలో బయలుదేరుతున్నప్పటికి, అటునుంచి రైళ్ళు ఆలస్యంగా చేరుతున్నాయని స్థానిక రైల్వే అధికారులు తెలియజేశారు.

సాంగ్లి పట్టణంలో ఉద్రిక్తత

బొంబాయి, మార్చి 3— మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదం సంబంధించి సాంగ్లి పట్టణంలో ప్రదర్శనకారులు మెయిన్ బజార్‌లో ఉరేగింపు జరిపి దుకాణాలు, హోటల్స్ మూసివేయడానికి బలప్రయోగం చేయడంతో ఉద్రిక్తత వ్యాపించినట్టు వార్తలు తెలుపుతున్నాయి.

కొన్ని హోటల్స్‌పై దాడులు జరిగాయి. కన్నడ భాషలో గల సైన్ బోర్డులను నాశనం చేశారు.

ఇక్కడకు ముప్పయి కిలోమీటర్ల దూరంలో గల తాణాలో 133 కవచేన కార్యకర్తలను, 283 మంది దుండగులను పోలీసులు అరెస్టు చేశారు. నిన్న తాణాలో హర్తాల్ జరిగింది.

విషం తినిపించి కూతుళ్ళ హత్య

కొట్టాయం సమీపంలో విషాద సంఘటన

కొట్టాయం, మార్చి 3— ఇక్కడకు 14 మైళ్ళ దూరంలో వున్న పెరుంపానాచి గ్రామంలో ఒక హోమియోపతి డాక్టర్, అతని ముగ్గురు పిల్లలు, (అందరూ బాలికలే) వారి గృహంలో చనిపోయి వున్నట్టు నిన్న ఉదయం కనుగొన్నారు.

ఆ డాక్టరు తన మొదటి భార్య సంతానమైన ఆ ముగ్గురు పిల్లలకు విషం పెట్టి, తాను తీసుకున్నట్టు నమ్ముతున్నారు. అది ఎనిమిదికి పిల్లలుగల సంవత్సరాల అతని బంధువుడు నిరాకరించడంవల్ల, ఆ దాలుడు మాత్రం బ్రతికాడు.

ఆ డాక్టరు నిన్న రాత్రి ప్రొద్దుపోయిన తరువాత చెంబెరి అస్పత్రి నుంచి తిరిగి వచ్చాడని, ఆయన రెండవభార్య (మొదటి భార్య చెల్లెలు) కూడా, విషపూర్ణంతని ఆ అస్పత్రిలో చనిపోయిందని తెలుస్తున్నది.

ఖట్మండూ-కొడారి రహదారిపై రాష్ట్రపతి ప్రయాణం

ఖట్మండూ, మార్చి 3— చైనీస్ నిర్మించిన ఖట్మండూ-కొడారి రహదారిపై ధూలికెల్ పట్టణం నుంచి సుమారు 50 కిలోమీటర్ల దూరం రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నిన్న కారులో ప్రయాణం చేశారు.

ఆయనతోపాటు శ్రీమతి గిరి, భారత రాయబారి శ్రీ రాజ్ బహదూర్ కూడా వున్నారు. దారి పొడవునా గ్రామస్తులు వారికి స్వాగతం చెప్పారు.

ఆ రోడ్డుపై విదేశీ అతిథి ప్ర[illegible] చేయడం ఇదే మొదటి [illegible] లావోస్ రాజు తమువ ప్రయాణం చేస్తాడు.

శ్రీ గిరి దంప[illegible] [illegible]రికి పువ్వు[illegible] [illegible]రించి. [illegible] తన [illegible] పె[illegible]

లావోస్ పరిణామాలపై 14 దేశాల సమావేశం

ప్రభుత్వ సూచనకు పాథెట్ లావో గెరిల్లా సంస్థ తిరస్కృతి

టోక్యో, మార్చి 3—

లావోస్ పరిణామాలపై సమాలోచనల నిమిత్తం 14 దేశాల జెనీవా సమావేశాన్ని తిరిగి సమావేశపరచాలన్న లావోస్ ప్రభుత్వ సూచనను, చొరవను కమ్యూనిస్టుల అనుకూల పాథెట్ లావో గెరిల్లా సంస్థ నిన్న తిరస్కరించింది.

లావోస్ ప్రభుత్వం తన సైనిక ఓటమిని అంగీకరించలేక "రాజకీయ ఎత్తుగడ"లకు దిగి చేసిన "శాంతి మోసం" అని ప్రభుత్వ ప్రతిపాదనను పాథెట్‌లావో సంస్థ చిత్రించింది.

"లావోస్ దేశభక్తి సంఘటన" అనే పాథెట్‌లావో గెరిల్లాల రాజకీయ శాఖ కేంద్ర కమిటీ చేసిన ప్రకటనలో ఈ అభిప్రాయం వున్నాయి.

జార్స్ మైదానం, జియస్ బుల్‌కాంగ్ అనే కీలకమైన ప్రాంతాలను తాము తిరిగి పట్టుకోవడంలో "ఘన విజయం" సాధించామని ఆ ప్రకటనలో చెప్పుకొన్నారు.

భోపాల్‌లో 400 మంది అరెస్టు

నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శనలు జరిపినందుకు

భోపాల్, మార్చి 3— మధ్యప్రదేశ్ శాసనసభ భవనం ఎదుట ప్రదర్శనలు జరుపుతున్న సుమారు 400 మంది వ్యక్తులను పోలీసులు నిన్న ఇక్కడ కస్టడీలోకి తీసుకున్నారు.

నిషేధాజ్ఞలను ధిక్కరించి వారు అసెంబ్లీ భవనం ద్వారంవద్ద చేరి, సాగుకు లాయికఅయిన అటవీ భూములను, భూమి లేని వారికి పంచిపెట్టడంతో సహా 25 అంశాల కార్యక్రమాన్ని అమలు జరపాలని కోరుతూ నినాదాలు ఇచ్చారు.

ఈ ప్రదర్శనను ప్రజా సోషలిస్టుపార్టీ ఏర్పాటు చేసింది.

ఏప్రిల్ 6 వ తేదీన "ఢిల్లీ యాత్ర"

రెండు లక్షలమంది పలంటీర్లు పాల్గొంటారని ఎస్. ఎస్. పి. నాయకుడు ఫెర్నాండెజ్ వెల్లడి

కొచ్చిన్, మార్చి 3— ఏప్రిల్ ఆరవ తేదీన ఏర్పాటుచేయ తలపెట్టిన ఢిల్లీ యాత్రలో సుమారు రెండు లక్షల మంది వలంటీర్లు పాల్గొంటారని ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పాడు.

పార్టీ అయిదు అంశాల కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చడానికి ఆ రోజున వలంటీర్లు పార్లమెంటు ఎదుట ప్రదర్శన జరుపుతారని ఆయన చెప్పారు.

20 కోట్ల ఎకరాల ప్రభుత్వ, ఇతర బంజరు భూములను భూమి లేనివారికి పంచిపెట్టడం, ఉద్యోగ వసతి, లేదా నిరుద్యోగ భృతి దేశంలోని రెండు కోట్ల మంది నిరుద్యోగులకు కల్పించాలి, వ్యక్తిగత వ్యయంపై పరిమితి విధించడం, ఓటింగు హక్కు వయస్సు 18 సంవత్సరాలకు తగ్గించడం, మూసివేయడానికి నూతన రాజ్యాంగాన్ని తయారుచేయడానికి నూతన రాజ్యాంగ సభను ఏర్పాటు చేయాలనేవి ఆ కోర్కెలు.

తమ కోర్కెల సాధనకు వచ్చే మే నెల నుంచి సహాయ నిరాకరణోద్యమాన్ని తమ పార్టీ ప్రారంభిస్తుందని శ్రీ ఫెర్నాండెజ్ తెలియజేశారు.

నక్సల్‌బరీ జిల్లాలో పట్టుబడ్డ రెండు శవాలు

డార్జిలింగ్, మార్చి 3— పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్‌బరీ జిల్లాలోని హతీజిసా, కాటియాతోల్ ప్రాంతాలలో రెండు మృతదేహాలు కనిపించాయి. చనిపోయినవారి మెడలపైన గాయాలు వున్నాయి.

ఇది నక్సలైట్లు జరిపిన హత్యలేనని పోలీసు అధికారులు అనుమానిస్తున్నారు. ఇంతవరకు అరెస్టులు జరగలేదు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ప్రిన్సిపాల్ గదిపై నక్సలైట్ విద్యార్థుల దాడి

కలకత్తా, మార్చి 3— ఇక్కడి ప్రెసిడెన్సీ కళాశాల ప్రిన్సిపాల్ గదిపై కొంతమంది నక్సలైట్ విద్యార్థులు దాడిచేసి, గదిలోని సామానును ధ్వంసం చేశారు.

ఈ దాడి జరిగినప్పుడు ప్రిన్సిపాల్ గదిలో లేరు. ఒక ప్రొఫెసర్‌ను కొడతామని కూడా నక్సలైట్లు బెదిరించారు. దానితో మూడు రోజులపాటు కళాశాలను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కాళహస్తి, మార్చి 3— సత్యవేడుసమితి అధ్యక్షులు శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలు రెడ్డి తండ్రి శ్రీ చెంచు నారాయణరెడ్డి తమ 84 వ యేట స్వగ్రామం రావకంద్రిగలో కాలధర్మం చెందారు.

స్వతంత్ర, జనసంఘ్, పాత కాంగ్రెస్‌ల "కూటమి"

కేంద్ర మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి హెచ్చరిక

మద్రాసు, మార్చి 3— స్వతంత్ర, జనసంఘ్, ప్రతిపక్ష కాంగ్రెస్ మూడు పక్షాల "కూటమి" దేశంలో ప్రజాస్వామ్యానికి, సోషలిజానికి ప్రమాదం తెచ్చిపెడుతుందని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి, కంపెనీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి మొన్న ఇక్కడ హెచ్చరించారు.

విద్యార్థుల సమస్యలో ప్రసంగిస్తూ, శ్రీ రెడ్డి ఈ "ప్రతిపక్ష కూటమి"ని అభివృద్ధి నిరోధక శక్తులను విద్యార్థులు ఎదుర్కొనే ప్రయత్నిస్తుం. సోషలిజంను పరిరక్షించవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన ప్రజాస్వామ్య సోషలిజ సమాజాన్ని స్థాపించాలన్న విధానాన్ని త్వరితగతి అమలుజరపడానికి కృషి చేస్తున్నారని శ్రీ రఘునాథరెడ్డి చెప్పారు.

పదవీపట్నం, ఏలూరు, రాజానగరం, కాకినాడ, రాజమండ్రి, భీమవరం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపూర్, మదనపల్లి, వెల్లూరు మరియు మద్రాసులకు పిలుపు.

మీ జుబ్బుల రన్నిటికి కవిరాజ్ పండిత్

దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతిని దిగువ చోట్ల సంప్రతింపండి:

పదవీపట్నం : 4 మార్చి (ఉ॥ 7-30 నుంచి నా॥ 5-00 గం. వరకు) ఇంద్ర భవన్ హోటల్, రూం: 16.

ఏలూరు : 5 మార్చి (ఉ. 7-30 నుంచి సా. 5-00 గం.ల వరకు). పసంతమహల్ లాడ్జి, రూం : 90—A.

కాకినాడ : 6 మార్చి (ఉ. 7-30 నుంచి సా. 5-00 గం.ల వరకు). ఉడిపి లాడ్జి, తిలక్ వీధి, రూం : 368.

రాజమండ్రి : 7 మార్చి (ఉ. 7-30 నుంచి మ. 1-00 వరకు, మరియు సా. 4-00 నుంచి రాత్రి 7-00 గం.ల వరకు). హోటల్ ఉటి, బాబా గార్డెన్స్, రూం : 2413.

రాజమండ్రి : 8 మార్చి (ఉ. 7-30 నుంచి సా॥ 5-00 గం॥ వరకు. శాంతివిలాస్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, రూం : 267.

భీమవరం : 9 మార్చి (ఉ. 7-30 నుంచి సా. 5-00 గం॥ వరకు). కంకర్ కేఫ్, తాలూకా ఆఫీస్ రోడ్డు, రూం : 418.

విజయవాడ : 10 మార్చి (ఉ. 7-30 నుంచి మ. 1-00 వరకు; మరియు సా. 4-00 నుంచి రాత్రి 7-00 గం॥ వరకు). పెర్కంగ్ హోటల్, మచిలీ బిల్డింగ్, గాంధీనగర్, రూం : 3286.

గుంటూరు : 11 మార్చి (ఉ॥ 7-30 నుంచి నా॥ 6-00 గం. వరకు) బడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, రూం : 181.

ఒంగోలు : 12 మార్చి (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 గం. వరకు). హోటల్ అభిరామ్, జి.టి. రోడ్డు, రూం : 171.

నెల్లూరు: 13 మార్చి (ఉ॥ 7-30 నుంచి సా॥ 5-00 గం. వరకు). శ్రీ కోవెలా లాడ్జి, కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎదురుగా. రూం : 376.

తిరుపతి : 14 మార్చి (ఉ. 7-30 నుంచి సా. 5 గం. వరకు) నాలాజీలాడ్జి, రూం: 304.

కడప : 15 మార్చి (ఉ. 7—30 నుంచి సా. 5-00 గంటలవరకు) తైరాల విలాస్, పోస్టాఫీసు రోడ్.

కర్నూలు : 16 మార్చి (ఉ. 7-30 గం. నుంచి సా. 5-00 గం. వరకు) ఉస్మాన్స్ హోటల్, రూం: 220.

అనంతపూర్ : 17 మార్చి (ఉ. 7-30 నుంచి సా. 5-00 గం. వరకు) బృందావన్ లాడ్జి, కమలానగర్, రూం: 343.

మదనపల్లి : 18 మార్చి (ఉ. 7—30 నుంచి సా. 5-00 గం వరకు) జ్యోతిలాడ్జి, సి. టి. ఎం. రోడ్డు, రూం: 80.

వెల్లూరు : 19 మార్చి (ఉ. 7-30 నుంచి సా. 5 గం. వరకు) మనిస్ మాన్షన్స్, గాంధి రోడ్, రూం: 1103.

మద్రాసు : 20, 21 మార్చి (ఉ. 7-30 నుంచి మ. 1-00 గం. వరకు మరియు సా. 4-00 నుంచి రా. 7-00 గం.ల వరకు) ఉడీలాడ్జ్ హోటల్, ఎడ్వర్డ్ ఇలియట్స్ రోడ్, మైలాపూర్, రూం : 83111.

నోటి : కవిరాజ్ తమిళనాడు, కేరళ, మైసూరు, గోవా రాష్ట్రములకూడా సందర్శిస్తారు. వారి ప్రోగ్రాములకు అ[illegible] కలు చూడండి లేదా పా[illegible]

క్షణం కూడా ఆ[illegible] వీరు విమానంలో ప్రయాణం.

పోలీసులకు ఆస్తి హక్కు అవసరం

ప్రాథమిక సభ్యుల ఆస్తి అని ప్రతిపక్ష కాంగ్రెస్ న్యాయవాది వాదన

న్యూఢిల్లీ, మార్చి 3— కాడి, జోడెద్దుల ఎన్నికల చిహ్నం, కాంగ్రెసు సంస్థ ప్రాథమిక సభ్యుల హక్కు అని ప్రతిపక్ష కాంగ్రెసు న్యాయవాది శ్రీ ఆర్. పి. కపూర్ నిన్న ఎన్నికల చిహ్నాలవివాదం పైతీరిగి విచారణ ప్రారంభమైనప్పుడు ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్ వర్మతో చెప్పారు.

ఈ ఆస్తి హక్కును ఎవరూ తీసుకోలేరని, ఈ విషయంలో ఎన్నికల కమిషన్‌కు విచారించే అధికారంలేదని, సివిల్‌కోర్టులకు మాత్రమే విచారించే హక్కు వుందని శ్రీ కపూర్ వాదించారు.

విచారణ తిరిగి వచ్చే ఆరవతేదీన జరుగుతుంది.

కుటుంబ నియంత్రణ

జపాను అద్దు చీరలు, పెర్షియన్ సూటింగులు, రెడీమేడ్ దుస్తులు, నైలాన్ సాక్సు, టైలు, స్టైయిన్ బెల్ట్ లు పాతలు వగైరాలకు ఆర్డర్లు బుక్ చేసి, నెలకు రు 650/—గాని మంచి కమీషన్ గాని సంపాదించండి. ఉచిత షరతులకు, పూర్తి వివరాలకు తాంబీబుకు వ్రాయండి.
WRITE TODAY BOMBAY AGENCIES Kalyanpura, Delhi-6.

మైసూరు-కేరళ సరిహద్దు వివాదంపై చర్చలకు కేరళ నాయకులు ఢిల్లీ పయనం

మంగుళూరు, మార్చి 3—కేరళ అసెంబ్లీ కాసర్‌గాడ్ కర్ణాటక సమితి నాయకులు శ్రీయుతులు కె. మహాబల భండారి, యు.పి. జని కుల్లయ్యలు, మైసూరు - కేరళ సరిహద్దు వివాదంపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో సమాలోచనలు జరిపే నిమిత్తం నిన్న సాయంత్రం ఢిల్లీ బయలుదేరివెళ్ళారు.

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు అధ్యక్ష మండలిగా అందరూ మహిళలనే చెయిర్మన్ శ్రీ పిడతల రంగారెడ్డి నామినేట్ చేశారు. ఎడమనుంచి: శ్రీమతి వాణీరమణరావు, శ్రీమతి రత్నమ్మ, శ్రీమతి జె. ఎం రాజామణిదేవి, శ్రీ పి. రంగారెడ్డి, శ్రీమతి రోడామిస్త్రి, శ్రీమతి కమలకుమారి

మొట్టమొదటిసారిగా మీ మచిలీపట్టణము (బందరు) లో గొప్ప ప్రారంభము!

6-3-70 శుక్రవారము సా॥ 7 గం॥కు





మచిలీపట్టణము R. T. C. బస్‌స్టాండు పద్ద

7-3-70 నుండి

ప్రతి రోజు 2 ఆటలు, సా॥ 6 30, రా॥ 9 45 నిలకు ప్రతి శని, ఆదివారములు మధ్యాహ్నము మ్యాట్నీ 3 గం॥లకు

1) మచిలీపట్టణ వాస్తవ్యులు ప్రొఫెసర్ కేశవరావుగారు సర్కస్ ఎరీనాలో ఒకేసారి 2 సింహములు, పులులచేత విచిత్రమైన పనులు చేయించుట అత్యద్భుతము.
2) మాష్టరు గులాం మహమ్మద్ 50 అ॥ ఎత్తుపై అ॥ అంగుళము ఇనుప తీగపై తల్లక్రిందులుగా ఉయ్యాల ఊగుట అతిధయంకరము.
3) మలేసియా సుందరి ప్లాస్టిక్ బొమ్మవలెచేయు ప్రదర్శనము అత్యాశ్చర్యకరము.
4) 16 సం॥ బాలిక జీపుకారును దూకించుట మొట్టమొదటిసారిగా మా సర్కస్ వరివయము చేసుచున్నది.
5) ఏనుగు సైకిలు తొక్కుట అతి అద్భుతము

ఇంకా 250 మంది అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన కళాకారులు, సుశిక్షితమైన సింహములు, పులులు, ఏనుగులు, గుర్రములు ఒంటెలు ఆఫ్రికా జీబ్రాలు, మరియు ఎలుగుబంట్లు మొ॥ మృగములు గగుర్పాటు కలిగించే అనేక సాహసోపేతమైన ప్రదర్శనములతో మిమ్మలను ఆనందింపజేయును.

రేట్లు: ప్రవేశము పెద్దలకు: స్పెషల్ క్లాసు 4-00, 1 వ తరగతి 3-00, 2 వ తరగతి 2-00, గ్యాలరీ 1-00

3 సం॥నుండి 10 సం॥ పిల్లలకు: స్పెషల్ క్లాసు 2-00, 1 వ తరగతి 1-50, 2 వ తరగతి 1-00, గ్యాలరీ 0-60

Suvarna

"ప్రాథమిక హక్కులను కుదించడం కూడదు"

పరిశ్రమల అభివృద్ధి కుంటుపడుతుందని ప్రధానికి ఆంధ్ర వాణిజ్యమండలి విజ్ఞప్తి

మద్రాస్, మార్చి 2—రాజ్యాంగంలో గ్యారంటీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను కుదింపజేయడానికి జరిగే ఎలాటి ప్రయత్నమైనా వాణిజ్య, పరిశ్రమాభివృద్ధిలో పారిశ్రామికవేత్తల చొరవను నిర్వీర్యపరుస్తుందని ఆంధ్ర వాణిజ్య మండలి ప్రధాన మంత్రికి సమర్పించిన ఒక మెమొరాండంలో చెప్పింది.

అటు వ్యవసాయరంగంలోను, ఇటు పారిశ్రామికరంగంలోను ఉత్పత్తిని ఇతోధికం చేయడానికి సకల ప్రయత్నాలు చేయవలసిన సమయంలో, ప్రాథమిక హక్కులను కుంచించేందుకు జరిగే ప్రయత్నం ఈ లక్ష్యాన్ని సుసాధ్యం చేయదని ఆ మెమొరాండం చెప్పింది.

ప్రాథమిక హక్కుల నుంచి ఆస్తి హక్కును తొలగించాలన్న ప్రయత్నంగురించి చెబుతూ, సోషలిజం అంటే ప్రభుత్వ నియంతృత్వంకాదని. వ్యక్తిగత ఆస్తి పద్ధతిని విచ్ఛిన్నం చేయడంలో చివరికి విదేశాలలోని సాంఘిక శాస్త్రవేత్తలు కూడా విశ్వాసం పుంచడంలేదని అందులో పేర్కొన్నారు.

వాణిజ్యమండలి మరొక మెమొరాండంలో, జనరల్ భీమావ్యాపారాన్ని జాతీయం చేయడంవల్ల విపరీతమైన జాగు (రెడ్-టేప్)కు, సంఘ వ్యతిరేక చర్యలకే దోహదపడుతుందని చెప్పారు.

ఇందువల్ల అటు తనకు ఇటు సాధారణ భీమా వినియోగదార్లకూ లాభకరంగాని బృహత్ భారాన్ని ప్రభుత్వం తలకెత్తుకోవడమే కాగలదని ఆ మెమొరాండం స్పష్టం చేసింది.

జీవితభీమా ఉద్యోగుల సామూహిక బైరాయింపు

దేశవ్యాప్తంగా మార్చి 4 వ తేదీ నుంచి ప్రదర్శనలు

హైదరాబాద్, మార్చి 3 — దేశవ్యాప్తంగా జీవిత భీమాసంస్థ ఉద్యోగులు రేపటి నుంచి ప్రారంభించనున్న సామూహిక బైరాయింపు ఆందోళనలో హైదరాబాద్ శాఖ ఉద్యోగులు కూడా పాల్గొనాలని, నగర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ డి.ఆర్. కె. రెడ్డి నిన్న ప్రకటించారు.

తమ కోర్కెలను వెంటనే పరిశీలించడానికి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు మార్చి 9వ తేదీన పార్లమెంట్ ఎదుట జరిగే కార్యక్రమంలో యిది ఒక భాగమని ఆయన అన్నారు.

నగరశాఖ ఉద్యోగులు ఎల్. ఐ. సి భవనాలముందు నేటి సాయంత్రం అయిదు గంటలనుంచి మార్చి 4 వ తేదీ ఉదయం 9-50 నిమిషాలవరకు ప్రదర్శనలు జరుపుతారు.

విశాఖలో నలుగురు మత్స్యకారులకు యావజ్జీవ శిక్ష

యాంత్రిక పడవల అపహరణ కేసు సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 3 — నలుగురు సిబ్బందితో కూడిన యాంత్రిక పడవ నెం.-10ను అపహరించి, హత్య చేశారనే నేరారోపణపై నలుగురు మత్స్యకారులకు జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ కె. వెంకటేశ్వరరావు నిన్న యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

ఐ. పి. సి. 302, 364, 437 సెక్షన్ల కింద ఈ నేరారోపణ చేసి శిక్షించారు.

గత సెప్టెంబరులో సముద్ర జలాలలో జరిగిన ఈ సంఘటన, విశాఖపట్టణంలో యాంత్రిక పడవలను ప్రవేశపెట్టిన తర్వాత చేపలు పట్టే హక్కు గురించి దేశీయ పడవల బెస్తవారికి, యాంత్రిక పడవల నిర్వాహకులకు జరిగిన సంఘర్షణ సందర్భంగా వెల్లడైంది.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం నాటుపడవలలోగల బెస్తవారు అగాధ సముద్ర జలాలలో నెం.-10 ని ఎదుర్కొని, అందులోవున్న సిబ్బందిని సముద్రంలోకి త్రోసివేశారని, మునిగిపోయిన నల్లరిలో తప్పించుకొని ఒడ్డుకు ఈదుకొని వచ్చిన శ్రీ టి. నారాయణ ఈ దురాగతం వివరాలను సెప్టెంబర్ 24 న తెలియజేశారని విదితమవుతున్నది. సిబ్బందిలోని మరొక వ్యక్తి శ్రీ ఎం. ఎల్లయ్య శవం మరుసటి రోజున నీటిలో తేలియాడుతూ కనిపించిందని, తదితరులు పి. మత్తయ్య, పి. పేరయ్య మృతకళేబరాలు ఇంతవరకు కానరాలేదని తెలుస్తున్నది.

ఈ సందర్భంగా, మునిసిపల్ కౌన్సిలర్ నెల్లి అప్పలరాజు (మితవాద కమ్యూనిస్టు) తోసహా 16 మందిపై నేరారోపణ జరిగింది.

కాగా, మొదటి నలుగురు ముద్దాయిలు నల్లి దానయ్య, పడమొదరి పరయ్య, చింత ఎర్రయ్య, కొసారపు సత్తయ్యలను న్యాయమూర్తి దోషులుగా నిర్ధరించి జీవిత కారాగారశిక్ష విధించారు.

నెల్లి అప్పలరాజుతో సహా మిగతా 12 మందిని విడుదల చేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ (నేర విభాగం) శ్రీ ఆర్. పాండురంగారావు, కేసు దర్యాప్తు చేశారు. శ్రీ టి. రామచంద్రరాజు ప్రాసిక్యూషన్ నిర్వహించగా, శ్రీ ఎస్. వెంకటరావు నిందితుల తరపున వాదించారు.

ఇద్దరు నక్సలైట్లకు కఠినశిక్ష

భద్రాచలం మేజిస్ట్రేట్ తీర్పు

భద్రాచలం, మార్చి 3— అయుధాల స్వాధీనంక్రింద ఇద్దరు నక్సలైట్లకు కఠిన సంవత్సరాల కఠిన శిక్ష విధిస్తూ గత శనివారంనాడు భద్రాచలం సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు.

ఈ ఇద్దరు నక్సలైట్లు తుపాకులతో అడవులలో వుంటూ దోపిడీలు, హత్యలు చేశారని ప్రాసిక్యూషన్ కథనం.

మారేడుమిల్లి, చింతూరు మధ్య కల్వర్టు

ప్రమాదస్థితిలో వున్నట్టు పబ్లిక్ వర్క్స్ అధికారి వెల్లడి

హైదరాబాద్, మార్చి 3—రాజమండ్రి-భద్రాచలంరోడ్డుపై మారేడుమిల్లి, చింతూరు మధ్యగల తాత్కాలిక కొయ్యకల్వర్టు ప్రమాదస్థితిలో వున్నదని, దీనిపై వాహనాల రవాణాకు భద్రతలేదని భద్రాచలం, పబ్లిక్ వర్క్స్ (ఆర్. బి.) శాఖ ప్రత్యేక విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిన్న ఒక పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.

ఖమ్మంజిల్లాలోని మారేడుమిల్లి నుంచి చింతూరు వరకుగల రోడ్డు రహదారికాదని, దీనిగుండ ఎట్టి వాహనాల రవాణానైనా నిషేధించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్కొన్నారు.

సోనేపట్‌లోని అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను సాయుధ బలాల అధిపతి జనరల్ మానెక్ షా మొన్న సందర్శించినప్పుడు ఆయనకు రకరకాల అట్లాస్ సైకిల్సును గురించి వివరిస్తున్నప్పటి చిత్రం

లెజిస్లేచర్ కార్యదర్శిగా పదవీ విరమణ చేస్తున్న శ్రీ జి. వి. చౌదరి

హైదరాబాద్, మార్చి 3 రాష్ట్ర శాసనసభ కార్యదర్శిగా ఎదవీ విరమణ గావిస్తున్న శ్రీ జి. వి. చౌదరి సేవలను నిన్న శాసనమండలి సభ్యులు కొనియాడారు.

శాసన మండలి అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి, ముఖ్యమంత్రి ఆయనను ప్రశంసించి ఆయన స్థానాన్ని ఆక్రమిస్తున్న శ్రీ ఎ. శంకరరెడ్డికి స్వాగతం పలికారు.

విశాఖ రేవు అభివృద్ధికి 5 కోట్ల జపాన్ ఋణం

టోక్యో, మార్చి 3— విశాఖపట్నం రేవు సౌకర్యాలను విస్తృత పరచి, బైలదిల్లా కాకిరాయి గనులను అభివృద్ధి చేసేందుకు గాను భారతదేశానికి జపాన్ రు. 5-25 కోట్లు అప్పుగా ఇవ్వనున్నది. 1966 నుంచి ఆగిపోయిన ఈ సహాయాన్ని పునరుద్ధరించాలన్న నిర్ణయాన్ని వచ్చే శుక్రవారం నాడు జపాన్ మంత్రివర్గం అధికార పూర్వకంగా ఆమోదించనున్నది.

ఈ విషయాన్ని నిన్న జపాన్ వార్తాసంస్థ "క్యోడో" తెలియజేసింది.

భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, గత ఏడాది జూన్ మాసంలో జపాన్ సందర్శించినప్పుడు జపాన్ ప్రధాని సాటో ఈ ఋణం యిస్తానని హామీ యిచ్చారు.

ఈ అప్పుకు వార్షిక వడ్డీ 5.5 శాతం పుంటుంది. 18 సంవత్సర వాయిదాలలో చెల్లించుకోవచ్చు. అప్పటికి చెల్లింపలేక పోతే మరో అయిదు సంవత్సరాల పరిమితిలో ఈ ఋణం చెల్లించుకోవచ్చు.

ఆంధ్ర, మద్రాసు, కేరళ సరిహద్దులలో నక్సలైట్ల చర్యలు

నిఘా ఉంచేందుకు ప్రత్యేక పోలీసుశాఖ

మద్రాసు, మార్చి 3— ఆంధ్రప్రదేశ్, కేరళలతో కలసివున్న మద్రాసు రాష్ట్రం సరిహద్దులలో నక్సలైట్ల కార్యకలాపాలను నిఘావేసి కనిపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక పోలీసుశాఖను ఏర్పాటు చేసిందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న రాష్ట్ర శాసనమండలిలో ప్రకటించారు.

శ్రీ కరుణానిధి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తమిళనాడులో నక్సలైట్ల కార్యకలాపాలను గురించి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారాన్ని ఇంతవరకు సేకరించలేదన్నారు.

మద్రాసులో నందాం రైల్వే స్టేషన్ గోడపై మావో పోస్టర్లు వెలిశాయని, ఇది నక్సలైట్ల పనేనని ఆయన అన్నారు.

కోజికోడ్, మార్చి 3—వైనాడ్ అడవులో నక్సలైట్లు అని అనుమానించిన ఆరుగురు వ్యక్తులను పోలీసులు నిన్న అరెస్టు చేశారు. దీనితో ఇప్పటికి మొత్తం అరెస్టయిన నక్సలైట్లు 17 మంది.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, మార్చి 3—

పెండి 1 కిలోగ్రాము	477-00
10 గ్రాములు	4-80

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	640-00
పాలకొల్లులో	620-00
అమలాపురంలో	600-00

ధాన్యం (కొత్తవి)

అక్కుబ్లు 75 కి. గ్రా.	39-75
నెంబర్లు	—

బియ్యం

అక్కుబ్లు (కొత్తవి) 100 కి. గ్రా	85-00
నెంబర్లు (పాతవి)	128-00

అపరాలు

కందులు	92-00
మినుములు	100-00
పెసలు	100-00
శనగలు	120-00
వేరుశనగకాయ	—
వేరుశనగ పప్పు	—
వేరుశనగ నూనె	449-80

మద్రాసు మార్కెట్టు (ఓపెనింగ్)

మద్రాసు, మార్చి 3—

వేరుశనగపప్పు	170-00
వేరుశనగ నూనె	444-00
వేరుశనగ పిండి	47-00
ఆముదం నూనె	300-00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మార్చి 3— శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్‌కో వారి వద్ద నేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి. ఫోన్: నెం. (43989).

(ధరలు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	77-00	78-00
దప్తి జొన్నలు	62-00	63-00
పచ్చ జొన్నలు	60-00	63-00
పసుపు	340-00	350-00
కందులు	100-00	108-00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	80-00	90-00
పెసలు	100-00	103-00
మినుములు	90-00	95-00
శనగలు	116-00	118-00
ఉలవలు	44-00	44-00
బెల్లం	38-00	52-00
సజ్జలు	60-00	65-00
తైదులు	52-00	54-00
మొక్కజొన్నలు	58-00	60-00
మిరపకాయలు	350-00	450-00
చింతపండు	130-00	175-00
ఉల్లిగడ్డలు	40-00	47-00
గోధుమలు	110-00	120-00
ఎర్రగోధుమలు	—	—
తునుములు	130-00	134-00
నువ్వులు	230-00	270-00
ఇలాతిపలుకులు (పెద్దవి)	225-00	227-00
ఆముదాలు	116-00	117-00
ప్రత్తిగింజలు	—	—
పెద్ద కందిపప్పు	140-00	143-00
చిన్న కందిపప్పు	126-00	133-00
పెసరపప్పు	128-00	130-00
మినపపప్పు	130-00	132-00
శనగపప్పు	127-00	130-00
నిరిశనగపప్పు	115-00	120-00
ధనియాలు	130-00	175-00
ఇలాతికాయ	125-00	130-00

రేపే విడుదల! ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	- శ్రీ మారుతీసినిమా
గుంటూరు	- శ్రీనివాసమహల్
విశాఖపట్టణం	- నవరంగ్
తెనాలి	- అలంకార్
రాజమండ్రి	- వీరభద్రపిక్చర్‌ప్యాలెస్
కాకినాడ	- విజై
నెల్లూరు	- కనకమహల్
ఏలూరు	- రమామహల్
భీమవరం	- పద్మశ్రీ పిక్చర్‌ప్యాలెస్
మచిలీపట్టణం	- నటరాజ్ పిక్చర్‌ప్యాలెస్
గుడివాడ	- బాలాజీ థియేటర్స్
విజయనగరం	- వెంకటేశ్వరటాకీస్
శ్రీకాకుళం	- శ్రీనివాసమహల్
అనకాపల్లి	-పరమేశ్వరిపిక్చర్‌ప్యాలెస్
అమలాపురం	- లీలామహల్
తణుకు	- రాయల్‌టాకీస్
తాడేపల్లిగూడెం	- ప్రభాతటాకీస్
ఒంగోలు	- జయరాంటాకీస్
చీరాల	- మోహన్‌థియేటరు
*	* *
హైదరాబాదు	- దీపక్
,,	- రీగల్
సికిందరాబాదు	- అంజలి
వరంగల్లు	- రామాటాకీస్
ఖమ్మంమెట్టు	- శ్రీనివాసమహల్
*	* *
తిరుపతి	- ప్రతాప్‌టాకీస్
కర్నూలు	- నవరంగ్‌టాకీస్
కడప	- రౌనక్ పిక్చర్‌ప్యాలెస్
అనంతపూరు	- నీలంథియేటర్
బళ్ళారి	- ముబారక్‌టాకీస్
చిత్తూరు	- ప్రతాప్‌టాకీస్



యమసార్వభౌముడు నాగభూషణం విహారయాత్రా సందర్భంలో ఎప్పుడూ, ఎన్నడూ వినని, కనని, చరిత్రనే తారుమారు చేసిన వింతచర్య యమలోకంలో జరిగిపోయింది. ఏమిటావింత?

జి. వెంకటరెడ్డి సమర్పించు శ్రీ మహాకవి పి. పుల్లయ్య కృతి
యమలోకపు గూఢచారి
శ్రీ కృష్ణ కథా కథనం: పి. శ్రీనివాస్
సంగీతం: పి. నారాయణరెడ్డి, టి. వెంకటేశ్వరరెడ్డి
దర్శకత్వం: వెంకటప్పయ్య రెడ్డి, ఎ. ఎ. వారెడ్
రేపే చూచి తెలుసుకోండి!

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.

శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు
88, వైట్స్ రోడ్, రాయపేట, మద్రాసు-14

ప్రకటన

శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ కంపెనీ షేర్ హోల్డర్ల 18 వ వార్షిక సర్వసభ్య సమావేశం కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసు, 88, వైట్స్ రోడ్డు, రాయపేట-మద్రాసు-14 నందు మార్చి 28 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.

1. డైరెక్టర్ల నివేదికను, బ్యాలెన్సుషీటు 30 వ తేదీతో అంతమయ్యే ఆడిటెడ్ బ్యాలెన్సు షీటును, లాభ నష్టముల ఖాతాను స్వీకరించి అంగీకరించడం.

2. డివిడెండ్లను ప్రకటించడం.

3. రొటేషన్ ద్వారా రిటైర్ అవుతున్న డైరెక్టర్ల స్థానంలో కొత్త డైరెక్టర్లను ఎన్నుకోవడం.

4. ఆడిటర్లను నియమించి, వారికివ్వవలసిన వ్రతిఫలం నిర్ణయించడం.

5. షేర్ హోల్డర్లకు యింతకు పూర్వమే తెలియజేసిన ప్రకారం 1956 కంపెనీల చట్టం 293 వ సెక్షన్ (1) (ఎ) మేరకు, చెల్లించిన వాటా ధనము మొత్తాన్ని, రిజర్వులను, మించి 3 కోట్ల రూపాయల వరకు అప్పు తీసుకొనడానికి డైరెక్టర్ల బోర్డుకు అనుమతి యివ్వడం.

పైన పేర్కొనబడిన 5వ అంశానికి సంబంధించి, 1956 కంపెనీల చట్టం 173వ సెక్షన్‌కు చెందిన వివరములు షేర్ హోల్డర్లకు పంపిన నోటీసుకు జతపరచి వున్నాయి.

నోట్సు— (1) వార్షిక సర్వసభ్య సమావేశంలో వాల్గొని, ఓటు హక్కు గల ఏసభ్యుడైనా తనకు బదులుగా మరొకని నియమించి, అతనిచే ఓటు చేయించుకోవచ్చును. అట్టి వ్యక్తి కంపెనీ సభ్యుడు కానవసరం లేదు.

2) 1970 మార్చి 11వ తేదీ నుంచి 23వ తేదీ వరకు సభ్యుల రిజిస్టరు మూసివేయబడుతుంది. ఈ కాలంలో షేర్లను ట్రాన్స్ఫర్ చేసేందుకు రిజిస్టర్ చేయడం సాధ్యం కాదు.

3. ఒకవేళ డివిడెండ్ ప్రకటింపబడిన యెడల 1970 ఏప్రిల్ 22 వ తేదీ తరువాతనే యివ్వబడుతుంది.

4. వారి వారి అడ్రసులలో ఏమైనా మార్పులు జరిగితే, షేర్ హోల్డర్లు వెంటనే కంపెనీకి తెలియపరచాలి.

(బోర్డు అనుమతితో)

యస్. బి పి వి. చలపతిరావు
27-2-1970 మానేజింగ్ డైరెక్టర్.

వర్గీకృత ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

ప్రముఖ ట్రాన్స్‌పోర్టు ఆఫీసుకు విజయవాడ, బాపట్ల, పొన్నూరు, తెనాలి పట్టణాలకు ఏజెన్సీ దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఏడుకొండల పార్థిలు సర్వీసు,
గుంటూరు-3.

చెందరు నోటీసు

మారేడుమిల్లి పంచాయతీ సమితి
రంపచోడవరం తాలూకా, తూ॥గోదావరిజిల్లా

విషయము: 10 (పది) హెండు ఆపరేటెడ్ స్ప్రేయర్ల సరఫరాగురించి.

మారేడుమిల్లి పంచాయతీ సమితిలోని మారేడుమిల్లి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారి ఆఫీసునకు చేరులాగున 10 (పది) Hand opereted sprayers సరఫరాచేయ నిమిత్తము సీలువేసిన చెందర్లు కోరబడుచున్నవి.

చెందరుఫారములు రూ. 1 (ఒక రూపాయి) చలానుకట్టి పై అడ్రసువారి వద్ద నుంచి 15-3-70 లోగా పొందవచ్చును. చెందర్లు దిగువ సంతకముచేసిన వారి ఆఫీసునకు ది 20-3-70 సాయంత్రం 3 గంటలలోగా చేరవలెను.

చెందర్లు 20-3-70 తేదీని సాయంత్రం 4 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచేగాని, వారి అనుమతి పొందినవారిచే గాని తెరువబడును. (సం) పి. లాజరస్.
26-2-70 బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్.

చెందరు నోటీసు

మారేడుమిల్లి పంచాయతీ సమితి.
రంపచోడవరం తాలూకా, తూ॥గో॥ జిల్లా.

విషయము: గునపములు 800, పారలు 800 సరఫరా గురించి.

మారేడుమిల్లి పంచాయతీ సమితిలోని మారేడుమిల్లి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారి ఆఫీసునకు చేరులాగున 800 (ఎనిమిది వందల) గునపములు, 800 (ఎనిమిది వందల) పారలు సరఫరా చేయుటకు సీలు చేసిన చెందర్లు కోరబడుచున్నవి.

చెందరు ఫారములు రూ. 1 (ఒక రూపాయి) చలానుకట్టి పై అడ్రసు వారి వద్దనుండి 15-3-1970 లోగా పొందవచ్చును. చెందర్లు దిగువ సంతకము చేసిన వారి ఆఫీసునకు 20-3-70 సాయంత్రం 3 గం.లలోగా చేరవలెను.

చెందర్లు 20-3-70 వ తేదీన సాయంత్రం 4 గం. లకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచేగాని, వారి అర్హత పొందినవారిచే గాని తెరువబడును. (సం.) లాజరస్.
26-2-70 బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్.

శ్రీ సంజీవరెడ్డిపట్ల వ్యక్తిగత ఆరోపణలు

రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో పంచిపెట్టబడిన కరపత్రాల గురించి అయిదుగురి సాక్ష్యం

న్యూఢిల్లీ, మార్చి 2-రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా శ్రీసంజీవరెడ్డిపట్ల ఆరోపణలు చేస్తూ పంచిపెటబడిన కరపత్రం చూసి తాము దిగ్భ్రాంతిచెందినట్టు నేడు సుప్రీం కోర్టులో ముగ్గురు ఎం. పీ.లు, ఇరువురు ఎం. ఎల్. ఎ.లు సాక్ష్యం చెప్పారు.

ఆ కరపత్రంలో చేర్చబడిన ఆరోపణలు నిజమని నమ్మిన పక్షంలో శ్రీ సంజీవరెడ్డి చాల చెడ్డవ్యక్తిగా భావించవలసివచ్చేదని, ఆ ఆరోపణలు అలా వున్నాయని ప్రతిపక్ష కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ మహాదేవప్పరాంపురా తమ సాక్ష్యంలో చెప్పారు.

పార్లమెంటు సెంట్రల్ హాలులో తన చేతికి కరపత్రం ఇచ్చి కేంద్ర న్యాయ శాఖ ఉప మంత్రి యూసఫ్ సలీం "శ్రీ గిరిపై పోటీ చేస్తున్న అభ్యర్థి శీలం అటువంటిది" అని చెప్పినట్టు శ్రీ రాంపురా వెల్లడించారు.

శ్రీ గిరికి ఓటు చేయవలసిందిగా తనను టెలిఫోన్‌లో అడ్డి డాక్టర్ కరణ్‌సింగ్ కోరినట్టు విటీషనర్లలో ఎవరికోసు తాను చెప్పలేదని శ్రీ రాంపురా అన్నారు. నాకు, శ్రీ కరణ్ సింగ్‌కు మధ్య సంభాషణ జరిగినట్టు గుర్తు లేదు అని ఆయన చెప్పారు.

తన ఓటును శ్రీ గిరి అడిగినట్టు కూడా తాను పిటీషనర్లతో చెప్పలేదని ఆయన అన్నారు.

కోర్టువారు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ సలీం పార్లమెంటు సెంట్రల్ హాలులో ఎంతమంది కరపత్రాలు పంచిపెట్టారో తాను చెప్పలేనని ఆయన అన్నారు.

శ్రీమతి మెహతా సాక్ష్యం

మరొక ప్రతిపక్ష కాంగ్రెస్ ఎమ్. పి. శ్రీమతి షుష్మాజెన్ మెహతా కోర్టులో సాక్ష్యం చెబుతూ, అంతకుముందు తనకు శ్రీ సంజీవరెడ్డి అంటే అమిత గౌరవం వుండేదని అయితే కరపత్రాలు చేసిన తరువాత అందులో ఆరోపించబడినట్టు శ్రీ రెడ్డి సరైన ప్రవర్తనలేనివాడని తాను నమ్మి వుంటే ఆయనకు ఓటుచేసి వుండేదానినుకానని అన్నారు. అయితే, ఆ ఆరోపణలు అసత్యమైనవి, కల్పించబడినవని తాను నమ్మానని ఆమె చెప్పారు.

శ్రీయుతులు శశిభూషణ్, కృష్ణకాంత్ కరపత్రాలను సెంట్రల్ హాలులో పంచిపెడుతూ వుండగా తానుచూశానని, అయితే, ఆ విషయం లోకసభ స్పీకర్‌కుకాని, శ్రీనిజలింగప్పకు లేదా శ్రీ మురార్జీ దేశాయికి కాని తెలుపలేదని ఆమె అన్నారు.

1969 ఆగస్టు 13 వ తేదీన ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. కె. షా తనకు టెలిఫోన్ చేసి, తన ఓటు శ్రీ గిరికి వేయవలసిందిగా కోరినట్టు తాను పిటిషనర్లతో వారికి చెప్పారని ఆమె స్పష్టపరచారు. అయితే, శ్రీ రెడ్డికి ఓటుచేయవలసిందిగా శ్రీ నిజలింగప్ప తనకు విజ్ఞప్తిచేసినట్టు ఆమె అంగీకరించారు.

ఉత్తరప్రదేశ్ ఎమ్. ఎల్. ఏ. ల సాక్ష్యం

ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రతిపక్ష కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ రామ్‌ప్యారే పణిక్, శ్రీ అబ్దుల్ సలాం షా కోర్టులో సాక్ష్యంచెబుతూ, రాష్ట్రపతి ఎన్నికల ముందు శ్రీ గిరి లక్నో వచ్చి తనకు ఓటు చేయువలసిందిగా కోరారని, ఆయన కాంగ్రెసుపార్టి అభ్యర్థి కాదు కనుక ఓటు చేయకూడదని తాము చెప్పామని పేర్కొన్నారు.

శ్రీ గిరి తరువాత విదేశాంగశాఖ మంత్రి శ్రీ దినేష్ సింగ్ లక్నో వచ్చారని, ఆయన కూడా శ్రీ గిరికి ఓటు చేయమని కోరారని వెల్లడించారు.

కాంగ్రెస్ వాదిగా తాను శ్రీ గిరికి ఓటు చేయకూడదని శ్రీ దినేష్‌సింగ్‌తో చెప్పినట్టు శ్రీ ఫణిక్ చెప్పారు. అప్పుడు శ్రీ సింగ్ "తరువాత మీరే బాధపడతారు" అని చెప్పారని కూడా ఆయన అన్నారు.

ప్రధాని తమ వైఖరిని మార్చుకొన్నది కనుక ఆమె శ్రీ గిరినే సమర్థిస్తున్నది కనుక నేను శ్రీ గిరికే ఓటు వేయాలని శ్రీ దినేష్ సింగ్ నన్ను నిర్బంధించారు. వచ్చే జనరల్ ఎన్నికలలో టికెట్ కావాలంటే శ్రీ గిరికే ఓటు చేయాలని అయన నాతో చెప్పారు" అని శ్రీ ఫణిక్ వివరించారు.

కరపత్రంలోని ఆరోపణల గురించి తాను మొదట శ్రీ కమలాపతి త్రిపాఠికి చెప్పగా, అవి అసత్యాలని ఆయన ఖండించారని, అయితే, రెండు మూడు రోజులు తరువాత తన వైఖరి మార్చుకుని అవి సత్యాలని సర్టిఫికెట్ ఇచ్చారని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి, ఆయన వర్గం జన సంఘం స్వతంత్ర పార్టీలతో కలసి పని చేస్తున్నారని, అందువల్ల శ్రీ గిరికే ఓటు చేయవలసిందని శ్రీ దినేష్‌సింగ్ తనతో చెప్పినట్టు శ్రీ షా వెల్లడించారు.

డాక్టర్ కె. ఎల్. రావుకు లోకసభ స్పీకర్ ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 2— స్వల్ప వ్యవధి ప్రశ్నలకు వెంటనే సమాధానం చెప్పడంలో కేంద్ర ఇంధన మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రశంసలందుకున్నారు.

స్వల్పవ్యవధి ప్రశ్నలకు డాక్టర్ రావు వెనువెంటనే జవాబులిస్తూ వుంటారని మిగిలిన మంత్రులుకూడా ఆయనను అదర్శంగా తీసుకోవడం మంచిదని స్పీకర్ శ్రీ ఢిల్లాన్ అన్నారు.

స్వల్పవ్యవధి ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు చెప్పడంలేదని కొందరు సభ్యులు ఫిర్యాదుచేసిన సందర్భంలో స్పీకర్ ఈ వ్యాఖ్యానం చేశారు.

షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాలు

పర్యవేక్షణకు ఒక అసెంబ్లీ కమిటీ నియమించాలని ఎల్. సుబ్బయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 2

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమం కోసం ప్రారంభించిన వివిధ పథకాల అమలును పర్యవేక్షించే నిమిత్తం రాష్ట్ర అసెంబ్లీ కమిటీ ఒకదానిని ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ ఎల్. సుబ్బయ్య సూచించారు.

బలహీన వర్గాల సంక్షేమం గురించి ఇటీవల జరిగిన గోష్ఠి కార్యక్రమంలో చదివిన ఒక ప్రసంగ వ్యాసంలో ఆయన ఈ విషయం చెప్పారు.

తాను సూచించిన కమిటీ షెడ్యూల్డ్ కులాల, తెగల సంక్షేమానికి ఏర్పడిన పార్లమెంటరీ కమిటీ ప్రాతిపదికపై పుడాలని ఆయన వివరించారు.

ఉద్యోగావకాశాలకు సంబంధించి, ఉద్యోగాల రిజర్వేషన్లకు సంబంధించి కూడా ఈ కమిటీ పర్యవేక్షణ జరుపుతూ వుండాలని ఆయన అన్నారు.

షెడ్యూల్డ్ కులాల వారు మొత్తం 14.9 శాతం వున్నప్పటికి మొదటి తరగతి ఆఫీసర్స్‌గా 1.9 శాతం, రెండవ తరగతి ఆఫీసర్స్‌గా మూడు శాతం మూడవ తరగతి ఆఫీసర్స్‌గా తొమ్మిది శాతం మాత్రమే ఈ కులాల వారు వున్నారని ఆయన అన్నారు. షెడ్యూల్డ్ తెగల పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా వున్నదని ఆయన అన్నారు.

విదేశాలలో చదివే ఈ కులాల విద్యార్థులకు స్కాలర్‌షిప్పు మంజూరు చేయాలని ఆయన సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వంలో రిక్రూట్‌మెంట్స్ గురించి సమీక్షించే నిమిత్తం ఉన్నతాధికార సంఘం ఒకదానిని నెలకొల్పాలని కూడా ఆయన అన్నారు.

జిల్లా మున్సిఫ్ ఉద్యోగాలు

సరాసరి రిక్రూట్‌మెంట్ లేని పరిస్థితి గురించి విద్యామంత్రి శ్రీ నరసింహారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 2—గత ఎనిమిది సంవత్సరాలుగా జిల్లా మున్సిఫ్ ఉద్యోగాలకు సరాసరి రిక్రూట్ చేసుకోవడం జరగలేదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి సాయంత్రం రాష్ట్ర శాసనమండలిలో చెప్పారు.

శ్రీ వి. రామారావు తెచ్చిన సావధాన తీర్మానానికి జవాబిస్తూ 1962 తరువాత జిల్లా మున్సిఫ్ ఉద్యోగాలకు సరాసరి రిక్రూట్ చేసుకోవడం జరగలేదని ఆయన చెప్పారు.

1966 కోర్టుల పునర్వ్యవస్థీకరణ తరువాత లిఖిత పరీక్ష వుండాలా లేదా అన్న విషయం తేలనందున ఈ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్ నిలిపివేశారు. ఈ విషయంలో 1968 లో కోర్టు స్టే ఉత్తరువు నిచ్చిందని ఆయన చెప్పారు. అనంతరం కొందరు న్యాయవాదులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించి న్యాయశాఖ నిబంధనలలో ఒక నిబంధన చెల్లదని తీర్పు చెప్పిందని ఆయన అన్నారు. నిబంధనలను సవరించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

అయితే ఇంతకాలంగా జిల్లా మున్సిఫ్ ఉద్యోగాలలో ఏ ఒక్క ఉద్యోగాన్ని ఖాళీగా వుంచలేదని ఆయన చెప్పారు. తాత్కాలిక ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఆకాశవాణి

గురువారం, మార్చి 5

విజయవాడ

(357 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తి రంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తిముక్తావళి, 6-50 పొలంపనులు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 వయోలిన్, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 ప్రయాగ లక్ష్మీకాంతమ్మ, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 పనిడిపంటలు, 1-50 తెలుగులోవార్తలు, 2-00 ప్రసార సమాప్తి, సా॥5-55 స్థానిక ప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామలక్ష్మి, 6-25 వ్యవసాయదారులకు, 6-30 చిత్రతరంగిణి 7-00 తెలుగులో వార్తలు, 7-15 పంటనీసులు, 7-45 లలితసంగీతం, 8-25 చిత్రతరంగిణి 9-00 ఆంగ్లంలోవార్తలు, 9-15 వయోలిన్ వృదంగం, 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తి రంజని, 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంస్కృత శిక్షణ, 7-45 వాద్యసంగీతం, 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 వయోలిన్, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 బాలకృష్ణశాస్త్రి, 1-30 ఆంగ్లంలోవార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు, 5-55 ప్రసారవిశేషాలు, 6-00 ఆంగ్లంలో వార్తలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-25 వ్యవసాయదారులకు, 6-30 బాలవిహార్, 7-00 తెలుగులో వార్తలు 7-15 పురాణకాలక్షేపం. 7-30 లలిత సంగీతం. 7-45 ప్రసంగం -00 మీరుకోరిన పాటలు, 8-30 పదనయం 8-45 గేయాలు, 9-00 ఆంగ్లములో వార్తలు, 9-30 విజయవాడవరె, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-[illegible] వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళగానం, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సంగీతామృతం, 7-15 తమిళంలో వార్తలు 8-45 గీతమంజరి, 9-15 ఎస్. వెల్వి. 10-55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-00 పెల్లిసై. 12-30 పాఠశాలలకు. 1-30 చిత్రగానం, 1-45 వాద్యగోష్ఠి. సా॥5-30 కార్మికుల కార్యక్రమం, 6-00 విరామ సంగీతం, 6-15 కార్యక్రమ వివరణ 6-45 చిత్రగానం 7-30 వ్యవసాయదారులకు, 8-00 వయోలిన్ 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-00 చిత్రగానం, 11-00 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-55 వందేమాతరం, మంగళధ్వని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 8-15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 ఆంగ్లంలో 6-30 మహిళా, 7-00 తెలుగులోవార్తలు, 7-30 వాద్యసంగీతం, 7-45 చిత్రగానం, 8-15 న్యూస్‌రీల్, 9-00 ఆంగ్లములో వార్తలు, 9-15 స్పాట్‌లిట్, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్‌లో రవీంద్ర భారతిలో సెవెన్ స్టార్స్ సిండికేట్ తరపున పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఊర్వశి అవార్డు విజేత్రి శ్రీమతి శారదకు అభినందన ఫలకాన్ని బహూకరిస్తున్నప్పటి చిత్రం

నడదవోలులో పశువైద్యశాల

నిర్మాణానికి లయన్స్ క్లబ్బు కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నిడదవోలు, మార్చి 3—

మునిసిపాలిటీ విరాళంగా ఇచ్చిన స్థలంలో 15 వేల రూపాయలను ఖర్చుపెట్టి పశువైద్యశాలను నిర్మించవలెనని స్థానిక లయన్స్ క్లబ్బు నిశ్చయించుకుని, కృషిని ప్రారంభించినది.

నిడదవోలు లయన్స్‌క్లబ్బు వార్షిక మహాసభ జూనియర్ కాలేజీ ఆవరణంలో ఇటీవల జరిగినది.

సభకు క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ ఈమ్మనగంటి సత్యనారాయణ అధ్యక్షత వహిస్తూ, లయన్స్‌క్లబ్బు తరఫున ఇంతవరకు 30 వేల రూపాయలను విరాళం ఇచ్చి కాన్వెంటు స్కూలును ప్రారంభించామని, జూనియర్ కాలేజీ స్థాపనకు 40 వేల రూపాయలను విరాళం ఇచ్చామని వెల్లడించారు.

ట్రిపిల్ ఏంటిటన్ ఇంజక్షన్లకు అయే ఖర్చులో సగం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు విరాళం ఇస్తామన్నారని ఆయన చెప్పారు.

శ్రీ పుపతా శేషగిరిరావు సభ్యులకు స్వాగతం పలికారు.

ప్రధాన అతిథి, జిల్లా గవర్నరు డాక్టరు ఎస్. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, ఈ జిల్లాలో ఈ ఏడాదిలో 70 లయన్స్ క్లబ్బులను స్థాపించడం జరిగినదని చెప్పారు.

దేశంలో ఆవరణకంటె ఆశయాలను పర్యించేవారే ఎక్కువయిపోయారని, సంఘానికి నిర్దిష్టమైన సేవ చేయడానికి లయన్స్ క్లబ్బు సభ్యులు ముందుకు రావలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.

వర్తకులు శ్రీ రాంజీ విరాళంతో నిర్మించిన బస్సు షెల్టరును డాక్టరు శ్రీనివాసులు రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ జోగారావు వార్షిక సంచికను ఆవిష్కరించారు.

శ్రీ ఆర్. సెబాస్టిన్ వందన సమర్పణం చేశారు.

మద్రాసులో "మాతృదేవత" శతదినోత్సవం సందర్భంలో అసోసియేట్ నిర్మాత శ్రీ కె. బసవయ్య, నిర్మాత శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావు, బహుమతి ప్రదాత తమిళ నటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్

ప్రతి కాలేజీవద్ద ప్రభుత్వం హాస్టలు

నిర్వహణకై భీమవరంలో రాష్ట్ర నిమ్న జాతీయ విద్యార్థి సభ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) భీమవరం, మార్చి 3—

ప్రతి కాలేజి వద్ద ప్రభుత్వమే స్వయంగా హాస్టలును నిర్వహించవలెనని ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ నిమ్న జాతీయ విద్యార్థి మహాసభ విజ్ఞప్తి చేసినది.

అన్ని తరగతులకు స్కాలర్‌షిప్పులను పెంచవలెనని, వాటిని సకాలంలోనే అందించవలెనని, ప్రయివేటు హాస్టళ్ళ స్థితిగతులను మెరుగుపరచవలెనని, మెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో రిజర్వేషనులను అమలుపరచవలెనని, మిషనరీల విద్యాసంస్థలలో కూడా రిజర్వేషన్లను గట్టిగా అమలు పరచవలెనని ఈమహాసభవారు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

సర్వ ప్రతినిధి సభలో నిమ్నజాతీయ విద్యార్థుల బాగోగులను చూడడానికి రాజకీయ పక్షాలకు అతీతమైన సంస్థ అవసరమని గుర్తించి, ఏర్పరచి, ఆ సంస్థకు "ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్టు స్టూడెంట్ అసోసియేషన్" అని నామకరణం చేశారు. దీనికి శ్రీ జి. నాందారయ్య అధ్యక్షులు, శ్రీ డి. జనార్దనరావు, శ్రీ జి. మోహనరావు కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.

బహిరంగసభకు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహిస్తూ "దేశంలో సమాజం అతి భయంకరమైన [illegible]

ఈ సమస్య గురించి ప్రతి విద్యార్థి ఆలోచించవలసి వున్నది. సమాజం భద్రత విద్యార్థులమీదే ఆధారపడి వుంటుంది" అన్నారు.

"ప్రతిఒక్క సామాన్య వ్యక్తిని ఆరాధ్యదైవంగా పూజించకూడదు. అది చాలా హాని చేకూరుస్తుంది. నిమ్నజాతుల వారి తరఫున ఎన్నికయిన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు అధికార వర్గాల వెంబడి తిరుగుతూ నిమ్నజాతులవారి సంగతినే మరచి వారిని మోసం చేస్తున్నారు" అని ఆయన వక్కాణించారు.

సభలో సర్వశ్రీ ఎస్. ఆంజనేయులు, ఆర్. ఏకాంబ్రం, వానె నాగేశ్వరరావు, జనార్దనరావు, సి. పావనమూర్తి, డాక్టరు కె. గంగరాజు, డాక్టరు ఎం. బసవరాజు, వి. పైడయ్య, ఇర్లపాటి వెంకన్న, ఎం. మల్లారాజు, వి. రాఘవేంద్రరావు, పి. నారాయణమూర్తి, కుమారి వి. లీలావతి, కుమారి వి. పద్మావతి ప్రభృతులు నిమ్నజాతులవారి కష్ట [illegible]

"కౌన్సిల్ తీర్మానాలను బుట్టదాఖలు చేస్తున్నారు"

రాజమండ్రి పురపాలక సంఘం ప్రతిపక్ష నాయకుని ఆరోపణ

మునిసిపాలిటీ ఏడాదికి లక్షకు పైగా పడ్డీ చెల్లిస్తున్నట్టు నివేదికలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, మార్చి 3—

స్థానిక పురపాలక సంఘం 1967-69 పరిపాలనా నివేదికను ఇటీవల చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రతిపక్ష నాయకులు డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు చర్చను ప్రారంభిస్తూ కౌన్సిల్ చేసిన తీర్మానాలను ఆఫీసువారు బుట్టదాఖలు చేస్తున్నారని, ఆడిట్ అభ్యంతరాలు వున్నప్పటికి రికవరీ చేయడంలేదని, రావలసిన తీర్మానం చేసినా తమ వాడ్డులో ఇప్పటి వరకు వేయలేదని చెప్పగా, శ్రీ బత్తుల మల్లికార్జునరావు కూడ ఆ విధంగానే ఫిర్యాదు చేశారు.

పట్టణంలో విశ్రాంతి భవనాలపై ఆదాయం రు 1, 244 లు రాగా ఖర్చు రు 13.228 లని నివేదికలో తెలిపారు.

నివేదిక సంవత్సరంలో మునిసిపాలిటీలో మనుషుల జననాల సంఖ్య 3.6 శాతం కాగా, మరణాల సంఖ్య 1.3 శాతం.

పైపుల ద్వారా మంచినీటి సరఫరా 1933 లో ప్రారంభించి, 1960 కి 80 వేల జనాభా వుంటుందనే అంచనాలో రోజుకు మనిషికి 15 గాలన్ల నీటి సరఫరాకు నిర్మాణం జరిగినదని. ఇప్పటి జనాభాకు రోజుకు 60 లక్షల గాలన్ల నీటి సరఫరా అవసరమని, అందుకు 18 లక్షల ఖర్చుతో విస్తరణ జరుగుతున్నదని, పూర్తి అయితే సరఫరా మెరుగుపడగలదని తెలిపారు.

నీటి సరఫరాకు అయిదు లక్షల 95 వేలు ఖర్చు. దాపై వచ్చే ఆదాయం కంటె ఆరు లక్షల 60 వేల రూపాయలు ఎక్కువ.

నిధుల కొరతవలన సమగ్రమైన మురుగు నీటి పారుదల పథకాన్ని చేపట్టలేదు. పట్టణం చాలాభాగంలో ఇది చాలా అవసరం.

మునిసిపాలిటీకి అన్నిరకాల కలసి రు. 54 లక్షల 36 వేల ఆదాయం వచ్చినది కాగా, రు. 52 లక్షల 34 వేలు ఖర్చు అయినది.

సాధారణ ఖర్చు రు. 24 లక్షల 79 వేలు.

మొత్తం మునిసిపాలిటీకి అప్పులు రు. 20 లక్షల 62 వేలు. అందు పై సంవత్సరానికి వడ్డీ కింద లక్షకు పైగా చెల్లిస్తున్నారు.

1967-68 లో ఆడిట్ రిపోర్టు ప్రకారం రు 28 లక్షల విలువైన 615 ఆక్షేపణలు వచ్చాయి.

నివేదిక సంవత్సరంలో ప్రాథమిక విద్యా విభాగంలో లక్ష 70 వేలు, నీటి సరఫరా పద్దులో, లక్ష 76 వేలు. టౌన్ ప్లానింగ్ విభాగంలో, నాలుగు లక్షలు లోటు కన్పిస్తున్నది.

ఇతర ప్రాంతాలలో తెలుగు భాషకు ఇతోధిక ప్రాధాన్యత

కల్పనకై కృషి సల్పవలెనని కాళహస్తి కాలేజీలో శ్రీ లక్ష్మీకాంతం అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాళహస్తి, మార్చి 3—

ఇతర ప్రాంతాలలో తెలుగు భాషకు తగు ప్రాతినిధ్యం కల్పనకై కృషిచేయవలసినదిగా మొన్న ఇక్కడి సభలో డాక్టర్ పింగళి లక్ష్మీకాంతం అభ్యర్థించారు.

ఇక్కడి ప్రభుత్వం కళాశాల క్రీడోత్సవాలు, సాంస్కృతోత్సవాలు, కళాశాల వార్షికోత్సవాలు ప్రిన్సిపాల్ శ్రీ పి. వెంకట్రామయ్య అధ్యక్షతన జరగాయి.

తిరుపతి వెటర్నరీ కళాశాల ప్రొఫెసరు శ్రీ వెంకటరత్నం క్రీడోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. ప్రధానాధ్యక్షులు శ్రీ పింగళి వేంకట్రామయ్య పతకోత్సవం చేశారు.

రెండవ రోజున కళాశాల వార్షికోత్సవానికి శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. జగన్నాథరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జి. బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

శ్రీ జగన్నాథరెడ్డి స్థానిక ప్రముఖ చిత్రకారులు శ్రీ రావు వెంకట్రావు చిత్రీకరించిన వివేకానందస్వామి తైలవర్ణ చిత్రాన్ని ఆవిష్కరించారు.

గెలుపొందిన బాల బాలికలకు శ్రీమతి లక్ష్మీజగన్నాథరెడ్డి బహుమతులు. సర్టిఫికేట్లను పంచిపెట్టారు.

మూడవ రోజున డాక్టర్ పింగళి లక్ష్మీకాంతం సాంస్కృతోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ లక్ష్మీకాంతం తమ ఉపన్యాసంలో, ఆంధ్ర భాష, సంస్కృతికి ఇతర రాష్ట్రాలలో, దేశాలలో అరవ భాషకు వున్నంత ప్రచారం లేదని తమ విచారాన్ని వ్యక్

మహారాష్ట్ర పట్టణాలలో పౌర జీవితం స్తంభన

శివసేన పిలుపు మేరకు బొంబాయి, పూనా, థాణా, సాంగ్లిలలో పూర్తిగా బంద్

బొంబాయి, మార్చి 2—

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదం త్వరగా పరిష్కరించాలని కోరుతూ శివసేన ఇచ్చిన పిలుపు ననుసరించి ఒక రోజు బంద్ జరగడంతో బొంబాయి, థాణా, పూనా, సాంగ్లీ, కొల్హాపూర్ పట్టణాలలో నేడు వాణిజ్య, పారిశ్రామిక కార్యక్రమాలతోపాటు పౌరజీవితం కూడా స్తంభించింది.

సాంగ్లీ పట్టణంలో తప్ప మిగిలిన ప్రదేశాలలో చాలవరకు బంద్ ప్రశాంతంగానే జరిగింది. కొన్ని కొన్ని చోట్ల మాత్రం రైళ్ళపై బస్సులపై రాళ్ళు విసరిన సంఘటనలు జరిగాయి.

బొంబాయి నగరం శివారులు కూడా నేడు దాదాపు నిర్మానుష్యంగా వున్నాయి.

బ్యాంకులు, స్టాక్‌ఎక్స్ఛేంజి కార్యాలయాలు వాణిజ్య సంస్థలు దాదాపు రోజంతా మూత పడివున్నాయి. విద్యాసంస్థలు, హోటల్స్, దుకాణాలు, సినిమాలు అసలుపనిచేయలేదు.

తొళి మిల్లులు, ఇతర పారిశ్రామిక సంస్థలు నిన్న పని దినంగా ప్రకటించి, ఇవాళ సెలవు ప్రకటించడంతో నేడు అక్కడ పని జరగలేదు.

బొంబాయి ఓడరేవు వద్ద పని అసలు జరగలేదు.

నగరంలో ఎక్కడా ట్రాఫిక్ తిరగడ లేదు. బస్సుల రాకపోకలు నిలిచే వేళారు.

రైల్వే స్టేషన్ల వద్ద శివసైనికులు నిలచి ప్రయాణీకులను స్టేషన్లోలోనికి వెళ్ళకుండా నిరోధించారు.

వీరు నగరంలో అన్ని ప్రాంతాలలో తిరుగుతూ బంద్ పాటించవలసిందిగా ప్రజలను కోరారు.

ఈ బంద్ గురించిన ప్రస్తావన రాష్ట్ర లెజిస్లేచర్‌లో కూడా వినవచ్చింది.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ మొహమ్మద్ దీన్ హేరిన్, తాము కౌన్సిల్ హాలుకు వైద్రీలవలె రావలసి వచ్చిందని గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు.

నగరం శివసేన నాయకుడు శ్రీ బాల్ ఠాకరే చేతులలో బందీగా మారిందని, అసలు నగరాన్ని పరిపాలించేది ఎవరని ప్రజలు అడుగుతున్నారని ఆయన అన్నారు.

రాళ్ళు విసరిన సంఘటనలలో సుమారు 12 మంది గాయపడినట్టు తెలుస్తున్నది. నగరంలో ఉత్తరాల బట్వాడాకూడా నిలిచిపోయింది.

పూనాలో 184 మంది అరెస్టు

బంద్ సందర్భంగా నేడు పూనాలో 184 మంది అరెస్టయినట్టు తెలుస్తున్నది. నగరంలో బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నవారిని అరెస్టుచేసినట్టు విదితమవుతున్నది.

ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు, వ్యవసాయ యూనివర్శిటీ విద్యార్థులు ఇందిర, దవాన్ వ్యతిరేక దినాదాలుచేస్తూ ఊరేగింపులు జరిపారు.

కొల్హాపూర్‌లో "బంద్" జరిగినప్పటికి పెక్కు స్కూళ్ళు, కాలేజీలు, దుకాణాలు, మిల్స్, ఫాక్టరీలు తెరచేవున్నాయి. పలువురు శివసేన కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

బొంబాయిలో నిషేధాజ్ఞలు

దక్షిణ బొంబాయిలోని లెజిస్లేచర్ భవనం, సెక్రటేరియట్‌ల వద్ద అయిదుగురు అంతకంటె ఎక్కువమంది గుమిగూడి వుండడాన్ని నిషేధిస్తూ పోలీస్ కమీషనర్ ఉత్తరువు జారీ చేశారు.

ఈ ఉత్తరువు మార్చి మూడవ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి మార్చి ఆరవ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో వుంటుంది.

హవేరి వద్ద రైలు పెట్టెల దగ్ధం

ప్రదర్శకుల చర్య

మద్రాసు, మార్చి 2 - మహారాష్ట్ర, మైసూరు సరిహద్దు వివాదం సందర్భంగా ఆందోళన జరుపుతున్నారని చెప్పబడుతున్న నాలుగు వేలమంది ప్రదర్శకులు ధారిహర్, హుబ్లీ సెక్షన్‌లోని హవేరి స్టేషన్ వద్ద బెంగుళూరు—పూనా మెయిల్‌కు సంబంధించిన మూడు కోచీలను తగులబెట్టినట్టు దక్షిణ రైల్వే ప్రకటన ఒకటి తెలుపుతున్నది.

ప్రదర్శకులు ముందు సిగ్నల్ తీగలు తెంపివేసి రైళ్ళను ఆపివేశారని, ప్రయాణీకులను దింపివేసి కోచీలను రైలునుంచి వేరుచేసి నిప్పుపెట్టారని తెలుస్తున్నది.

ఈ సందర్భంగా ఎవరికీ గాయాలు తగులలేదని రైల్వే ప్రకటన తెలుపుతున్నది.

అంతకుముందు ఉద్యోగులు స్థానిక పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి పోలీసులను ఘెరావ్ చేసినట్టు కూడా తెలుస్తున్నది.

తగులబడిపోయిన రైలు పెట్టెలు పోస్టల్ వ్యాన్, స్లీపర్ కోచ్, మొదటి తరగతి కోచ్.

పోలీసులు రైలు స్టేషన్‌వద్ద ప్రదర్శకులపై లాఠీచార్జి చేశారు. అంతకు ముందు రాళ్ళు రువ్విన సంఘటనలో 12 మంది గాయపడ్డారు.

గంగానగర్ జిల్లాలో కాల్పులపై విచారణ

రాజస్థాన్ ప్రభుత్వంచే హైకోర్టు న్యాయమూర్తి ఎల్.ఎన్. చంగానీ నియామకం

సత్యాగ్రహుల విడుదలకు నిర్ణయం: ఆందోళన కొనసాగుతుందని బి.కె.డి., జనసంఘ్‌ల ప్రకటన

జైపూర్, మార్చి 3—

గంగానగర్ జిల్లాలోని సంగారియా, భద్రావద్ద జనవరి ఏడవ తేదీన జరిపిన పోలీసు కాల్పులపైన, జనవరి 13 వ తేదీన చురూ వద్ద జరిపిన పోలీసు కాల్పులపైన విచారణ జరపడానికి రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎల్. ఎన్. చంగానిని ప్రభుత్వం నియమించినట్టు నిన్న ఇక్కడ అధికారరీత్యా తెలిసింది.

నిన్న సాయంత్రం ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాతో కమ్యూనిస్టు, మార్క్సిస్టు, అకాలీదళ్ పార్టీల నాయకులు జరిపిన చర్చల ఫలితంగా, 120 రోజులుగా జరుగుతున్న రైతుల ఆందోళన విరమిస్తారని, అరెస్టుఅయిన ఆరు వేలమంది సత్యాగ్రహులను నేడు విడుదల చేస్తారని తెలుస్తున్నది.

అంతకుముందు మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. రామమూర్తి శ్రీ సుఖాడియాతో 90 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

గత రాత్రి ప్రొద్దుపోయిన తరువాత శ్రీ రామమూర్తి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రితో చర్చలు జరపడానికి తగిన ప్రాతిపదిక ఏర్పడినందున, ఆందోళన విరమించవలసిందని అన్ని పక్షాలకు విజ్ఞప్తి చేశారు.

వచ్చే 11వ తేదీన శ్రీ సుఖాడియా ఇతర పార్టీల నాయకులతో వివరంగా చర్చలు జరుపుతారు.

ఇది ఇలావుండగా, రైతు ఉద్యమంలో చీలికలు తీసుకురావడానికి శ్రీ సుఖాడియా చేస్తున్న ప్రయత్నాలను, కిసాన్ సంగ్రామ సమితిలోని భాగస్వాములైన బి.కె.డి. జనసంఘ్, ఎస్.ఎస్.పి. నాయకులు ఖండించారు.

గంగానగర్ రైతుల కోర్కెలన్నింటిని ప్రభుత్వం అంగీకరించేవరకు ఆందోళనను తాము కొనసాగిస్తామని కూడా వారు ప్రకటించారు.

ఆందోళన విరమణ

రాజస్థాన్‌లో గంగానగర్ జిల్లాలో గత 120 రోజులుగా జరుగుతున్న రైతుల ఆందోళనను ఉభయ కమ్యూనిస్టుపార్టీల అకాలీదళ్ నేడు రద్దుచేశాయి

అదే సమయంలో, ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, జిల్లాలోని పన్నెండు పట్టణాలలో ప్రస్తుతం వున్న నిషేధాజ్ఞలను ఉపసంహరించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించారు.

నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకుగాని, శాంతికి భంగం కలిగించారనిగాని వివిధ కేసులలో నిర్బంధించిన సుమారు 6 వేల మందిని విడుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

"చక్కెర, కిరోసిన్‌లపై పన్నులు తగ్గించాలి"

అధికార కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో పలువురి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—

చక్కెర, తేయాకు, కిరోసిన్‌లపై విధించదలచిన పన్నులను తగ్గించాలని అధికార కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో పలువురు కోరారు.

నేడిక్కడ జరిగిన కార్యవర్గం సమావేశంలో సభ్యులు మొత్తంమీద బడ్జెట్టు ప్రతిపాదనలను బలపరచారు.

బడ్జెట్టు ప్రతిపాదనవల్ల ఇతర వస్తువుల ధరలు పెరగగలవని తాను అభిప్రాయ పడలేదని ప్రధాని అన్నారు.

మేలిరకం తేయాకుపై మాత్రమే పన్ను విధించడం జరిగినదని, అందువల్ల సామాన్య మానవునికి నష్టం వుండబోదని తాను అభిప్రాయ పడుతున్నట్టు ఒక్కొక్కరికి ప్రధాని బదులు చెప్పారు.

సోషలిజం దిశగా పయనించడానికి తగిన బడ్జెట్టును ప్రతిపాదించినందుకు ప్రధానిని శ్రీ శంకరానంద్ అభినందించారు.

స్వాతంత్ర్యానికి పూర్వం వెనుకబడిన జాతులకు సంబంధించిన భూములను కొంత మంది అక్రమంగా ఆమ్మివేశారని, వారికి తగు సహాయం చేయాలని ఒక సభ్యుడు కోరారు.

పందదారపై పన్ను తగ్గించాలని శ్రీ మహవీర్ ప్రసాద్ కోరారు.

శ్రీ వి. బి. రాజు ఆరోపణ

(1 వ పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు భయంతో, ఆసంతృప్తితో సంసారం గడుపుతున్నది ప్రభుత్వం.

తెలంగాణాలో మెట్ట వ్యవసాయ సమస్యలకు సరియైన పరిష్కారం లేదని ఆయన అన్నారు. "మీరు ప్రజలను కొంతకాలం మోసం చేయవచ్చుకాని ఎల్లకాలం అందరినీ మోసపుచ్చజాలరు" అని శ్రీ రాజు పేర్కొన్నారు. తెలంగాణా అభివృద్ధి కోసం నియమించిన ఉన్నతాధికార సంఘం ఏమి చేసిందో చెప్పలేదని ఆయన అన్నారు.

"మరొకవైపు ఎంతో అప్పుతెస్తున్నాము, ఏమిచేశామో, ఈ సభలో తెలుసుకోవద్దా? ఈ ప్రభుత్వం శాసన సభ్యులను బడిపిల్లలుగా పరిగణిస్తోంది" అని శ్రీ వి. బి. రాజు విమర్శించారు.

పేదలనుంచి ప్రమాణాలు, ధనవంతుల నుంచి డబ్బు, ఇరువురి నుంచి వాగ్దానాలు తీసుకొనేవాడే రాజకీయనాయకుడని శ్రీ రాజు చమత్కరించారు.

"మన ముఖ్యమంత్రి 1930 లో జిల్లా బోర్డులో ప్రవేశించిన రోజులలో ఏ రాజకీయ ఆయుధాలు ఉపయోగిచారో ఈరోజు కూడా అవేఉపయోగిస్తున్నారు" అని ఆయన అన్నారు.

ఆయన రాజకీయ వేత్తేకాని, ఆయన ప్రయోగిస్తున్న ఆయుధాలు పాతబడిపోయినవని క్రమంగా ప్రభుత్వం అందరి అవిశ్వాసానికి గురిఅయినదని శ్రీ రాజు చెప్పారు.

మన రాష్ట్ర వనరుల గురించి తాను పథకాలు రూపొందించి, సమన్వయ పరిచే శాఖలేదని శ్రీ రాజు విమర్శించారు.

మనకు మంత్రులయినా చప్రాసినిచేస్తామంటే ఎట్లా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణా జిల్లాలకు తొమ్మిది కోట్లు కేటాయించగా, జిల్లాల సిఫారసులను ప్రాంతీయ సంఘం ఆమోదించినదాన్ని మంత్రి జోక్యం చేసుకొని ఆ జాబితా ఎందుకు మార్చారని? ఆయన ప్రశ్నించారు.

జిల్లా పరిషత్తులలో మంత్రుల జోక్యం

ఒక జిల్లాపరిషత్తు ఒక మంత్రిపై అవిశ్వాసన తీర్మానం ఆమోదించడానికి సిద్ధపడినదని శ్రీ రాజు చెప్పారు. మంత్రుల జోక్యంగురించి ప్రధాని విచారణ జరపాలని ఆయన చెప్పారు.

శ్రీ వి. బి. రాజు ఇంకా ఇలా అన్నారు:

"ముఖ్యమంత్రికి వ్యవధిలేదు. ప్రతి రోజు అయినను రెండు వందలమంది దర్శిస్తారు. అందులో అనేకమంది బూటకాల రాయుళ్ళు, ఆషాఢభూతులు, దళారులు. అందరూ ఆయన దగ్గరకే వెళ్ళాలంటే ఎలా? పరిపాలనా యంత్రాంగం ఏమిచేస్తోంది? తక్కిన మంత్రులు ఎందుకు?

"ప్రాంతీయ వ్యత్యాసాలను అరికట్టడానికి ఎందుకు చక్కటి పరిష్కారమార్గాన్ని ప్రతిపాదించరు? ఎందుకు దాన్ని శాంతి భద్రతల సమస్యగా చిత్రిస్తారు? నువ్వూ నేను వుండిడం కాదు సమస్య. సమస్యను ఎలా తేల్చారు. ఎంత చిత్తశుద్ధితో తేల్చారు అన్నదే ప్రశ్న. నేను రేపొద్దున అవతలివైపుకు వెళ్ళవచ్చు. ఆయనే ఈ వైపుకు రావచ్చు. అదికాదు ముఖ్యం.

"మనం వెనక్కువెళ్ళి ఎడ్లబండి యుగంలో వుంటే లాభంలేదు. పైప్ పాంట్స్ యుగం ఇది. ఈనాటి యువకులు అభిమతం అర్థం చేసుకొని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే విధంగా భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలి".

"ఇది రైతుల ప్రభుత్వంఅంటారు. పొరపాటు. ఒకరిద్దరు రైతు బిడ్డల ప్రభుత్వం.

"వ్యవసాయం దిగువఒడిగింది. కారణం కోస్తాలో తుపానులు, రాయలసీమ కరవు, తెలంగాణాలో ఉద్యమం. తిరుపతి వెంకటేశ్వరుడికి కొబ్బరికాయలు కొడదాం.

"కరవులు, తుపానులు ఈనాడు కొత్తగా వచ్చినవి కావు. వస్తాయని అర్థం చేసుకోవాలి. దూర దృష్టితో ప్లాను వేసుకోవాలి

"వ్యవసాయం బాగు చేయాలంటే సరియైన ప్లాను ఉండాలి ఏ ప్రాంతానికి ఏ ప్లాను కావాలో సరిగా ఆలోచించాలి. కోస్తా జిల్లాలకు ముడుగునీటిసమస్య ఎరిక్కు రించాలి కొత్త జిల్లా చెయ్యడంకాదు.

రైతులపై జాతేదార్ల కాల్పులు

ఆరుగురి మరణం: 17 మందికి గాయాలు

కలకత్తా, మార్చి 2— ఇక్కడికి 45 కిలోమీటర్ల దూరంలోని చందూపూర్‌వద్ద జాతేదారులు రైతులపై కాల్పులు జరపగా ఆరుగురు మరణించినట్టు, 17 మంది గాయపడినట్టు ఇక్కడికి అందినవార్తలు తెలుపుతున్నాయి.

పంటలలో తమ వాటాలు తెచ్చుకోవడానికి జాతేదార్ల వద్దకు వెళ్ళిన ఈ రైతులు అందరూ సోషలిస్టు యూనిటీ సెంటర్‌కు చెందినవారేనని ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ నిహార్ ముఖర్జీ చెప్పారు.

"మార్చి 10 వ తేదీ సమ్మెలో పాల్గొనవద్దు"

తెలంగాణా ఎన్.జి.ఓ. లకు ఆ ప్రాంతం యూనియన్ కార్యదర్శి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3—

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం పిలుపునిచ్చిన మార్చి ఏడవతేదీ సమ్మెలో పాల్గొనవలదని తెలంగాణా ఎన్. జి. ఓ. ల ప్రాంతం యూనియన్ కార్యదర్శి శ్రీ కె. వి. సత్యనారాయణరావు సూచించారు.

ఈ సమ్మెలో పాల్గొనవేయాలని తెలంగాణా ఎన్.జి. ఓ. ల సాధకబాధకాలగురించి ఆ ప్రాంతం యూనియన్ ప్రభుత్వానికి నివేదించి ప్రయత్నిస్తున్నారని / అయన [illegible]

[illegible] రెండవ తేదీన తాలూకా [illegible] రుపును తొలగిస్తూ [illegible] సీల్‌దార్‌గాని [illegible] సం చేయ [illegible]

కట్నం దక్కలేదని అత్తచే కోడలు హత్య

సమగ్ర దర్యాప్తు జరపాలని అసెంబ్లీలో పలువురి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3 తండ్రి కట్నం ఇవ్వలేకపోయాడన్న కారణంగా కొత్తగా పెళ్ళిచేసుకొన్న ఒక యువతిని అత్త, ఆడబిడ్డ కలసి దహనటు చెప్పబడుతున్న ఒక సంఘటన నేడు రాత్రి అసెంబ్లీలో ప్రస్తావించబడింది.

ఈ విషయంలో దర్యాప్తు జరుపనున్నట్టు హోంమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

నగరంలో మన అందరి కళ్ళముందే ఇటువంటి దారుణ సంఘటన జరిగిడం అనూహ్యంగా వున్నది" అని తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ పి. బి. రాజు ఆందోళన వెలిబుచ్చారు. దురదృష్టవంతురాలైన యువతిని హత్య చేసిన అత్త, ఆడబిడ్డ అవిధ ఏదో ప్రమాదవశాత్తూ మంటలకు గురై మరణించినట్టు చెబుతూ అస్పత్రిలో నిరూపించబూనడం మిక్కిలి సందేహాస్పదంగా వున్నదని ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు.

ఈ సంఘటనపై తాను వ్యక్తిగతంగా కలుగచేసుకొని దర్యాప్తు జరపవలసిందిగా డిప్యూటీ కమిషనర్ స్థాయికి తక్కువగాని ఒక ఉన్నత పోలీస్ అధికారిని కోరినట్లు అంతకుముందు హోంమంత్రి విశదీకరించారు. మరణించిన యువతి శరీరాన్ని మరొకసారి పరీక్షించి పోస్టుమార్టం చేయవలసిందిగా ఆదేశించినట్టు ఆయన చెప్పారు.

ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన జరిగిన ఈ సంఘటన గురించి ఆ యువతి తండ్రి తనకు ఫిబ్రవరి 12 వ తేదీన పిటీషన్ ఇచ్చారని ఆయన చెప్పారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఉద్రిక్త స్వరంతో మాట్లాడుతూ ఈ సంఘటనపై సునిశిత దర్యాప్తు జరిపి నేరస్థులను కఠినంగా శిక్షించాలని కోరారు

ఈ విషయాన్ని శ్రీవావిలాల, శ్రీమతి ఈశ్వరీబాయి స్వల్ప వ్యవధి ప్రశ్నద్వారా సభ దృష్టికి తెచ్చారు.

ఆ యువతి పోటోలు, శవం ఫొటోలు శ్రీమతి ఈశ్వరీబాయి చూపించారు.

మరణ వాఙ్మూలం ఒక మేజిస్ట్రేటు రికార్డు చేయవలసివుంటుందని, అయితే ఈ సందర్భంలో మరొక విధంగా ఈ వాఙ్మూలం తీసుకున్నట్టు తెలుస్తున్నదని, అందువల్ల ఈ విషయమై సరైన దర్యాప్తు జరిపాలని శ్రీ జి. శివయ్య కోరారు.

హైదరాబాద్‌లో శ్రీ సంజీవయ్యకు స్వాగత సన్నాహాలు

ఆహ్వానసంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 3—కేంద్రకార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడవ తేదీన ఇక్కడకు రానున్న సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో ఆయనను ఘనంగా ఆహ్వానించడానికి ఇక్కడఆహ్వాన సంఘం ఏర్పాటింది.

జంటనగరాలనుంచి అధిక సంఖ్యలో విమానాశ్రయానికి ప్రజలు వెళ్ళడానికివీలుగా ఉదయం 7-30 గంటలకు సికిందరాబాద్ స్టేషన్, దక్షిణ మధ్యరైల్వే వర్క్‌షాప్, బషీర్‌బాగ్, చార్మినార్‌ల నుంచి రానుపోను ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటుచేస్తున్నట్టు ఆహ్వానసంఘం తరపున శ్రీ ఆర్. సుల్తాన్ తెలియజేశారు.

స్కూల్ టీచర్సు కాలేజి ప్రిన్సిపాల్‌గా నియమించకూడదు

ప్రభుత్వానికి కాలేజీ అధ్యాపకుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 3— సెలక్షన్ గ్రేడ్ స్కూలు టీచర్లను తెలంగాణాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాలులుగా నియమించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు తమ ఆందోళన వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. జయశంకర్ ఒక పత్రికా ప్రకటనచేస్తూ కాలేజీ అధ్యాపకులు ఎన్నో సంవత్సరాల సర్వీసు కలిగినకళాశాల విద్యా సమస్యలను గురించి బాగా తెలిసినవారని, వారి న్యాయసమ్మతమైన హక్కులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జూనియర్ కళాశాలకు స్కూలు టీచర్లను మొదట అసిస్టెంట్ లెక్చరర్లుగా నియమించి, అనంతరం ప్రిన్సిపాలుగా వేయవచ్చునని ఆయన అన్నారు.

ఈ విషయాలతో కూడిన ఒక విజ్ఞప్తి పత్రాన్ని శ్రీ జయశంకర్ ప్రభుత్వానికి సమర్పించారు.

రాష్ట్రంలో మూడు ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకి తోడ్పాటు

అసెంబ్లీలో మంత్రి శ్రీ నారపరెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 3—

రాష్ట్రంలో మూడు భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకి ఆర్థిక సహాయం మంజూరు చేసిందని మధ్యతరహా ఇరిగేషన్, వరద నివారణ శాఖ మంత్రి శ్రీ రొండా నారపరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

అయితే ఈ సహాయక మొత్తం ఎంతో బ్యాంకి నివేదిక అందిన తర్వాత మాత్రమే తెలియగలదని మంత్రి చెప్పారు.

ప్రపంచం బ్యాంకి సహాయం అందగల మూడు ప్రాజెక్టులు ఇవి: ఆంధ్ర కోస్తా ప్రాంతంలోని కృష్ణా—గోదావరి డెల్టా పథకం గోదావరి బ్యారేజ్ పథకం. తెలంగాణా ప్రాంతంలోని పోచంపాడు ప్రాజెక్టు.

సప్లిమెంటరీ ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ, ఈ మూడు ప్రాజెక్టులను ఈ వరకే సందర్శించిన ప్రపంచం బ్యాంకి ప్రతినిధి వర్గం తిరిగి ఈ నెల పదవ తేదీన సందర్శించగలదని మంత్రి తెలిపారు.

మూడుగంటలు సాగిన ప్రశ్నోత్తరాల సమయం

హైదరాబాద్, మార్చి 3— శాసనసభ ప్రశ్నోత్తరాల సమయం నేడు దాదాపు మూడు గంటలసేపు సాగినప్పటికీ కొందరు మంత్రులు అసంపూర్తి సమాధానం ఇవ్వడంతో పలువురు సభ్యులు ఆ ప్రత్యుత్తరాల వల్ల సంతృప్తి చెందలేదు.

తత్ఫలితంగా కనీసం నాలుగు ప్రశ్నలను మరొక రోజున వాయిదా వేశారు.

నేడు సభాధ్యక్షులుగా డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ వ్యవహరించారు.

ముగ్గురు మంత్రులు గైరుహాజరు కాగా వెంకటరత్నం, రొండా నారపరెడ్డి, రావు చంద్రిరావు కళ్యాణి ప్రతిపక్ష సభ్యులు కురిపించిన అనుబంధ ప్రశ్నలవర్షానికి నిలదొక్కుకోలేకపోయారు. అయితే, కార్మిక శాఖ మంత్రి ఇచ్చిన సమాచారం అసంపూర్తి జనకమని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య ఫిర్యాదుచేయగా, మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి దీనిని ధాటిగా ఎదుర్కొన్నారు.

వాస్తవానికి తన మంత్రిత్వశాఖ గురించి క్షుణ్ణంగా తెలిసిన శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, మంత్రులపై అసంబద్ధమైన ఆరోపణలు తగవని సూచన చేశారు.

అసలిదంతా 1967-68 లోను, తర్వాత సంవత్సరంలోను ఎరువుల విక్రయానికి మంజూరుచేసిన లైసెన్సులగురించిన ప్రశ్నలో ప్రారంభమైంది.

శ్రీ ఆర్. మహానంద ప్రశ్నకు, ప్రత్యుత్తరంగా వ్యవసాయ మంత్రి లైసెన్సులకు సంబంధించిన వివరణాత్మకమైన జాబితాను సభ ఎదుట వుంచారు. అయితే, పలువురు విక్రయదారులు, ప్రత్యేకించి రాజమండ్రికి చెందినవారు, బోగస్ లైసెన్సుదారులని, వారు బ్లాక్ మార్కెట్టులో ఎరువులు అమ్ముతున్నారని ప్రతిపక్ష సభ్యులు ఆరోపణ చేశారు.

ఈ లైసెన్సులు మంజూరు చేసినది ఎవరో తెలుసుకోవాలని వారు పట్టుబట్టారు.

శ్రీ కాకాని ఈ లైసెన్సులు ఎవరు మంజూరుచేసినది ఖచ్చితంగా చెప్పలేకపోయారు. అయితే రికార్డుల ప్రకారం అమ్మకాలు మాత్రం జరిగాయి.

శ్రీ సి. వి. కె. రావు ప్రసంగిస్తూ ఈ బోగస్ లైసెన్సుదారుల కుంభకోణం బహిర్గతం చేయడానికి మరింత వ్యవధి కావాలన్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ, లైసెన్సుల మంజూరులో అవలంభించిన విధానం, మంత్రులు ఇచ్చిన అసంపూర్తి సమాచారం పలితంగా మరింత సందేహాలను రేకెత్తించారని చెప్పారు.

కాగా ఈ ప్రశ్నను తిరిగి గురువారం నాడు చేపట్టడానికి డిప్యూటీ స్పీకర్ అంగీకరించారు.

తర్వాత పరిస్థితిని ఎదుర్కొన్న వారు మధ్యతరహా ఇరిగేషన్ మంత్రి శ్రీ రొండా నారపరెడ్డి. అస్వస్థులుగా వున్న ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డి తరపున ప్రత్యుత్తరమివ్వడానికి ఆయన ఉద్యుక్తులైనారు.

రాష్ట్రంలో కొన్ని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రపంచం బ్యాంకి ఇవ్వనున్న మొత్తం సహాయానికి సంబంధించిన శ్రీ వి. నిరంజనరావు వేసిన ప్రశ్నకు మంత్రి ప్రత్యుత్తరమిస్తూ, ప్రపంచం బ్యాంకి నుంచి నివేదిక అందిన తర్వాత మాత్రమే ఈ సహాయం మొత్తం ఎంతో తెలియగలదని చెప్పారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బ్యాంకుకు నివేదించిన ప్రతిపాదనలేమిటో సభ్యులు తెలుసుకోగోరారు.

డిప్యూటీ స్పీకర్ తర్వాత ప్రశ్నకు అనుమతిస్తున్నప్పుడుమితవాదకమ్యూనిస్టుసభ్యులు శ్రీ జి. శివయ్య సప్లిమెంటరీ ప్రశ్నను అనుమతించాలని పట్టుబట్టారు. ప్రతిపక్ష నాయకులుకూడా అభ్యర్థించడంతో ఈ సప్లిమెంటరీని డిప్యూటీ స్పీకర్ అనుమతించారు.

మంత్రి తమ ప్రత్యుత్తరాన్ని కొనసాగిస్తూ ప్రపంచం బ్యాంకికి సమర్పించదలచిన ప్రాజెక్టు నివేదికలను ఈ నెల అంతంలోగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తుందని చెప్పారు.

తర్వాతవంతు మార్కెటింగు మంత్రి శ్రీ రామచంద్రరావు కళ్యాణిది.

ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, హైకోర్టు తీర్పుకు భిన్నంగా మార్కెట్ కమిటీల నామినేషన్‌కు సంబంధించి మంత్రి ఉత్తర్వులు జారీచేస్తున్నారని ఆరోపించారు

ఇందుమూలంగా మంత్రి తమ శాఖలో ఏమి జరగబోతున్నదో తెలుసుకొనడంలేదని ఆయన అన్నాడు.

మరొక రోజున చేపట్టే ఈ ప్రశ్నకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియజేయవలసిందిగా డిప్యూటీ స్పీకర్ మంత్రికి ఆదేశించారు

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు స్వల్పవ్యవధి ప్రశ్నకు కార్మిక మంత్రి జవాబిస్తూ, వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు అమలుపరచడానికి గల యంత్రాంగాన్ని ఎటిష్టం చేయాలని సంకల్పించినట్టు తెలియజేశారు.

వ్యవసాయ కార్మికులలోకార్మికోద్యమాన్ని ఎటిష్టంచేయవలసిన అవసరం ఎంతైనా కలదని, అట్టి సంఘాలకు ఆర్థిక సహాయం ఇవ్వాలని సంకల్పించారని తెలియజేశారు.

సర్పంచ్‌లచే నిధుల దుర్వినియోగం

అంతకుముందు పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఇదువుసర్పంచ్‌లు నిధులు దుర్వినియోగం చేశారన్న ఆరోపణకు సంబంధించిన ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ, ఇట్టి దుర్వినియోగానికి సంబంధించి 1968 లో వరంగల్ జిల్లాలోని ములుగు గ్రామ సర్పంచ్‌పై వ్యతిరేకంగా ఒక కేసు నమోదుచేశారని, దర్యాప్తు ఇంకా సాగుతున్నదని వివరించారు

పోలీసు దళాల పటిష్టతకు చర్యలు

(1 వ పేజీ తరువాయి)

ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆమోదించిందని శ్రీ వెంగళరావు చెప్పారు.

హోం మంత్రి సభ ముందు వుంచిన 14 పేజీల నోట్‌లో రాష్ట్రంలో నేరాల వివరాలు వున్నాయి.

మామూలు దొంగతనాలతోపాటు మిగిలిన అన్నిరకాల నేరాలు 1969 లో బాగా ఎక్కువైనట్టు ఈ నోట్ తెలుపుతున్నది.

ఇదికాక రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో నక్సలైట్ చర్యలు జరిగాయి. తెలంగాణా ఆందోళన మరొకటి.

తమనోట్‌లో మంత్రి ఇచ్చిన కొన్ని అంకెలు ఇలావున్నాయి.

ఇండియన్ పీనల్ కోడ్ క్రింద న్యాయవిచారణకు తగిన నేరాలు గత ఏడాది కంటె 1969లో 3.3 శాతం అధికమయాయి.

హత్యానేరాలు 14.1 శాతం పెరిగాయి 1968లో 901 హత్యలు జరగగా ఈ ఏడాది 1028 జరిగాయి.

దోపిడీ నేరాల సంఖ్య గత సంవత్సరం కంటె ఈ ఏడు 39.38 శాతం పెరిగింది, 1968లో 131 దోపిడీలు జరగగా ఈ ఏడు 23ం జరిగాయి.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు జిల